# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7, జులై 2023 16 పేజీలు


## బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన
# మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్



2 లో..

## మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన
# పూర్తి చేయాలి



16లో...

# జెల్ జంగల్ జమీన్ కొమురం భీం కల సాకారం




## పోడు భూముల హక్కు పత్రాలు కల్పించిన ఘనత కేసీఆర్ దే

## పోడు భూముల హక్కు పత్రాలను పంపిణి చేసిన మంత్రులు కేటిఆర్, కొప్పుల ఈశ్వర్

16 లో..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** 70 ఎండ్లలో భారతదేశంలో ఏ్రపభుత్వం చేయనంత అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు.






















# కారోబార్ ప్రభాకర్ కుటుంబానికి మంత్రి కేటీఆర్ అండ

**- వ్యవసాయ కళాశాలలో ప్రభాకర్ భార్యకు ఉద్యోగం**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కారోబార్ ప్రభాకర్ చిన్న వయస్సులో గుండెపోటుతో మృతిచెందగా ప్రభాకర్ కుటుంబానికి మంత్రి కేటీఆర్ అండగా నిలిచారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. గురువారం వ్యవసాయ కళాశాలలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ప్రభాకర్ భార్య పిల్లలు కలిశారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రి కేటీఆర్‌ను వేడుకొన్నారు. అనివార్య కారణాల వల్ల మీ ఇంటికి రాలేకపోయానని జ్యోతికి తెలిపారు. ఇక్కడే ఉన్న వ్యవసాయ కళాశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని ఆందోళన చెందవద్దని మంత్రి కేటీఆర్ ప్రభాకర్ భార్యకు హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న వ్యవసాయ అధికారులకు ఉద్యోగ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల్లో ఉద్యోగ నియామక పత్రాలు వస్తాయని ఇక్కడే పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవాలని మంత్రి సూచించారు. కొడుకుల చదువులకు సాయం చేస్తానని ధైర్యంగా ఉండాలని భరోసా నింపారు. ప్రభాకర్ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి కేటీఆర్‌కు స్థానిక ప్రజాప్రినిధులు మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్‌రావు, స్థానికనేలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# లింక్ కెనాల్ నాసిరకం నిర్మాణం పై అధికారుల నిర్లక్ష్యం





**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం తాటిపల్లి శివారులోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ వరకు నిర్మించిన లింక్ కెనాల్ లైనింగ్ పనులు నాసిరకంగా గుత్తేదారు చేయడం వల్ల 6 నెలల లోపే చాలా వరకు కెనాల్ లైనింగ్ ఊడిపోయి కొట్టుకపోయిందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు ఆరోపించారు. గురువారం ఆయన బిజెపి నాయకులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ.... లింక్ కెనాల్ పనులు నాణ్యత లేకపోవడం వలన ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద నిర్మించిన గేట్ వద్ద లైనింగ్ కొట్టుకుపోయిందని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజాధనం వృథా అయినప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దెబ్బతిన్న లైనింగ్ ప్రాంతంలో కాంట్రాక్టర్ మళ్ళీ లైనింగ్ పనులు చేస్తున్నారని ఎలాంటి నాణ్యత లేకుండా తాటిపల్లి లింక్ కెనాల్ గేట్ వద్ద లైనింగ్ పనులు పూర్తిగా రోబో సాండ్ మాత్రమే వాడుతున్నారని ఇసుక అసలే వాడడం లేదని ఆయన తెలిపారు. సిమెంట్ తక్కువ పరిణామం లో వినియోగించడం వల్ల పలుచోట్ల పగులు ఏర్పడ్డయని వాటిని అలాగే వదిలేసి కేవలం నాలుగు మీటర్ల మాత్రమే లైనింగ్ చేస్తున్నారని లింక్ కెనాల్ నుండి వచ్చే నీటి ప్రవాహం నేరుగా వచ్చి ఎస్ఆర్ఎస్పి కింద లైనింగ్ ను తాగడంతో ఎస్ఆర్ఎస్పి కి సంబంధించిన లైనింగ్ దాదాపు 100 మీటర్ల పొడవు మొత్తం కొట్టుకపోయిందని దీనివల్ల ఎస్ఆర్ఎస్పి కి కెనాల్ కి గండి పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నాణ్యత లేని పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని నాణ్యత కలిగిన పనులు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం మల్లేశం గౌడ్, రాచర్ల రాములు, కొత్తపల్లి సంతోష్, సదాశివ రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

### రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణికి

# 5శాతం సీట్ల కేటాయింపు

**- ప్రతీ ఏడు 7 సీట్లు సింగరేణి పిల్లలకు కేటాయిస్తారు**

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెల్లడి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాలరీస్ సంస్థ 500 కోట్ల రూపాయల కేటాయింపుతో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలో ప్రతీ ఏటా 7 సీట్లు కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల సమయంలో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే చందర్ రామగుండంలో మెడికల్‌కాలేజీ వస్తే మనకేం ఒరుగుతుంది అని వాగే నోళ్లకు చెంప పెట్టులా రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు ఎంబిబిఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రామగుండం మెడికల్ కాలేజీలో మొత్తం 150 ఎంబిబిఎస్ సీట్లు ఉండగా, 23 సీట్లు ఆల్ ఇండియా కోటాకు పోను మిగతా 127 ఎంబిబిఎస్ సీట్లలో 5శాతం రిజర్వేషన్ ప్రకారం, అంటే 7 సీట్లు సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరిగింది. ఈ మేరకు జిఓ ఎంఎస్ నెంబర్ 75, తేదీ 04.07.2023 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ఎస్ఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లు పరిగణలోకి తీసుకుంటారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రామగుండం నియోజక వర్గానికి మెడికల్ కళాశాల కేటాయించాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అసెంబ్లీలో ప్రస్తావించారు. సింగరేణి కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని జిల్లా కేంద్రం కాకపోయినా సిఎం కెసిఆర్ రామగుండంకు మెడికల్ కళాశాలను కేటాయించారు. ఈ మేరకు సింగరేణి కార్మికులు, ముఖ్యమంత్రి కెటిఆర్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై మీ కోసం అవగాహన

**- ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని బదనకల్ గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలతో మీ కోసం కార్యక్రమం నిర్వహించి, వివిధ రకాల సామాజిక సమస్యలు, చట్టాలు, డయల్ 100, షీ టీమ్, సైబర్ నేరాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉద్యోగ ప్రకటనలు చూసి మోసపోవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా బాధితులు సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ వెహికిల్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడపటం, రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను నడపటం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపటం లాంటివి చేయకూడదని అన్నారు. టూవీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. యువకులు మయత్తు పదార్థాలకు బానిసలు కారాదని, ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలపాలని అన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నప్పుడు సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్న వెంటనే పోలీసు వారి డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్టేషన్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



### బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

# మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్

మెదటి పేజీ తరువాయి...



**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్లలో గురువారం రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఎస్సీ, గిరిజన, బిసి మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి పర్యటించారు. భారత మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల వ్యవసాయ కళాశాలలో బాబు జగ్జీవన్‌రామ్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ,వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, రాష్ట్ర టెక్స్‌టైల్ పవర్లూమ్ చైర్మన్ ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గ్రంథాలయ చైర్మన్ శంకరయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఎంపిపి పడగల మానస, స్థానిక సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ కొడూరు భాస్కర్, ఆయా శాఖల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వెంకట రమణాచారి కుటుంబానికి

# పోలీస్ శాఖ పూర్తి సహకారం

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ వెంకట రమణాచారి కుటుంబానికి జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన రూ.16 లక్షలు భద్రతకు సంబంధించిన మూడు చెక్కులను వెంకటరమణచారీ భార్యకు అందజేశారు.వెంకటరమణచారీ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తామన్నారు.ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ వెంకటరమణచారి 2022 నవంబర్ 17న జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో మృతి చెందారు.ఈ కార్యక్రమంలో ఏఓ అమర్నాథ్ పాల్గొన్నారు.

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించిన

# జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్టుకి సంబంధించిన ఫ్లీజ్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎఫ్ఎంఎస్) నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్,ఎమ్‌టివో రైటర్ కానిస్టేబుల్ కె.సత్య నారాయణలకి రాష్ట్ర డిజిపి కమెండేషన్ లెటర్‌ను ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అభినందించి సదరు కమెండేషన్ సర్టిఫికేషన్‌ను వారికి అందజేసి అభినందించారు.ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మరిన్ని రివార్డులు, అవార్డులు సాధించాలని సమర్థవంతమైన సేవలు ద్వారా పోలీసులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు.



# హాస్టల్ వసతి లేక విద్యార్థుల అవస్థలు

**దాదాపు 120 మంది విద్యార్థులు హాస్టల్ వసతికై ఎదిరిచూపులు**

**అధికారులు పరిశీలించి వెళ్లిన కానరాని ఫలితం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే మొట్టమొదటిగా నెలకొల్పిన గంబీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లో హాస్టల్ వసతి లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కేజీ టు పీజీ వరకు ఒకే చోట విద్యను అందిచాలనే లక్ష్యంలో కేజీ టు పీజీ విద్యా సంస్థలను రహేజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా అన్ని వసతులతో కేజీ టు పీజీ క్యాంపస్ ఇక్కడ ఏర్పాటు జరిగినట్లు ఈ ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం పొంది మంత్రి కెటిఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పారంభోత్సవం జరిగిన విషయం పాఠకులకు విధితమే. విద్యా సంస్థలలో అన్ని వసతులున్నాయని తెలియడంలో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులే కాకుండా, ఇతర మండలాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ తరగతులలో ఇక్కడ అడ్మీషన్లు తీసుకుంటున్నారు. దాదాపు 120 మంది విద్యార్థులు హాస్టల్ వసతికై ఎదిరిచూస్తున్నారు. కేజీ టు పీజీ పాఠశాలలో హాస్టల్ వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న నేపథ్యంలో మూత పడ్డ బీసీ వసతిగృహంతో పాటు ఖాళీగా ఉన్న ఉర్దుమీడియం పాఠశాల భవనాన్ని గత నెల






15న జిల్లా విధ్యాదికారి రమేష్‌కుమార్, జిల్లా బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు రాఘవేందర్, వినోద్‌కుమార్‌లు వచ్చి పరిశీలించి వెళ్లారు. ఆ తదుపరి గత నెల 19న మండల పరిధిలోని గోరంటాల గ్రామంలో అదనపు తరగతి గదులు ప్రారంభోత్సవానికి మంత్రి కెటిఆర్ వచ్చిన సందర్భంగా వసతిగృహం ఏర్పాట్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటి వరకు హాస్టల్‌కై 110 మంది విద్యార్థుల నుండి దరఖాస్తులు వచ్చినట్లు నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు మంత్రి దృష్టికి తీసుకేళ్లారు. తక్షణం స్పందించిన మంత్రి విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అధికారులు పరిశీలించి వెళ్లి ఇరువై రోజులు దాటి, మంత్రి ఆదేశించి పదిహేను రోజులు కావస్తున్న ఇప్పటి వరకు వసతిగృహ ఏర్పా ట్లకు చర్యలు తీసుకున్న దాఖ లాలు కనిపించడంలేదు. తరగ తులు నడుస్తుండి హాస్టల్ సౌక ర్యం ఉందని ఆడ్మీషన్లు తీసుకున్న పలువురు విద్యార్థులు చదువలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గతంలో ఇక్కడ ఎస్సీ బాలురు, బాలికలు, బీసీ బాలుర వసతి గృహాలు ఉండి విద్యా ర్థులతో కళకళలాడుతుండేవి. తదానంతరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంలో ఇక్కడి బీసీ హాస్టల్‌ను మూసివేశారు. ప్రస్తుతం మండల కేంద్రంలో కొన సాగుతున్న ఎస్టీ హాస్టల్‌లో 72 మంది విద్యార్థులుండి సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇకపోతే హాస్టల్‌లో రెగ్యులర్ పోస్టులు భర్తిచేయకపోవడంతో కుక్, కమాటి, వాచ్‌మెన్‌లు డీప్యూటేషన్‌పై ఇక్కడ పని చేస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండి, రెగ్యులర్ పోస్టులు భర్తిచేయక పోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొవల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు హాస్టళ్లపై దృష్టి సారించి ఇక్కడి సమస్యలు పరిష్కరించవల్సిందిగా ప్రాంత విద్యార్థుల తల్లితండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంభీరావుపేటలో పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమస్యలు పరిష్కరిచాలని కోరుతూ మండల పంచాయతీ కార్మికులు గురువారం గంబీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిరవధివ సమ్మె చేపట్టారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయు ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పీఆర్‌సీ నిర్ణయించిన మినీమంమ బెసిక్ రూ. 19వేలు వేతనంగా చెల్లించాలన్నారు. జీవో 60 ప్రకారం సీపర్లకు రూ. 15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్‌లు, కారోబారో, బిల్ కలెక్టర్లుకు రూ. 19,500 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రమాధం జరిగి మరణించిన కార్మికుని కుటుంభానికి రూ. 10లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన 4 లేబర్‌కోడ్‌లను తక్షణం రద్దు చేయాలన్నారు, వీటితో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షులు పండుగ సత్యనారాయణ, మండల అధ్యక్షులు షాదుల్లా, ప్రధాన కార్యదర్శి బరిగెల బిక్షపతి, భాస్కర్, రాములు, ఎలుక దేవయ్య, సకులవ్వలతో పాటు మండలానికి చెందిన పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్దంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి ఉప ప్రధాని సమసమాజ స్థాపనకు కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధతి వేడుకలు గురువారం గంభీరావుపేట గ్రామ పంచాయతీ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. వర్ధతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా సమస మాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి రమేష్‌లతో పాటు పంచాయతీ సిబ్బంద్ది పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి**

కోనరావుపేట,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించి, మాట్లాడారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనానలు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా 51 జీవోను సవరించాలన్నారు. అర్హులైనా కారోబార్లను సహయ కార్యదర్శులుగా నియమించేలా ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమ్మెలో అన్ని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## భూవివాదంలో వ్యక్తి పై ప్రత్యర్థి దాడి.... తీవ్ర గాయాలు

**-- ఆసుపత్రికి తరలింపు**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన చుక్కల బుచ్చయ్య పై భూ వివాదం కారణంగా అదే గ్రామానికి చెందిన చుక్కల శ్రీనివాస్ గురువారం గ్రామంలో గేదేను తీసుకుని వెళ్తుండగా గ్రామస్థులు చూస్తుండగానే వెంబడించి బుచ్చయ్య పై గొడ్డలితో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని బంధువులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం ఎస్ఐ శేఖర్ రెడ్డిని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని సంధ్యారాణికి న్యాయం జరగాలి

**-- మృతికి కారకులైన సిబ్బందిని విధుల నుండి తొలగించాలి**

**-- పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్**

జమ్మికుంట, ప్రభాత వార్త:




జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయంలో మృతి చెందిన విద్యార్థినికి న్యాయం జరగాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... విద్యార్థిని మృతికి కారకులైన డ్యూటిలో ఉన్న స్టాప్ ఎవరైతే జ్వరం వచ్చినా పంపియలేదని వెంటనే విధుల నుంచి తొలగించాలని, ఆ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలలో ఇలా జరగడం సర్వ సాధారణంగా అయిపోయిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలా జరగకుండా పునరావృతం కాకుండా తక్షణమే ఆ ఉద్యోగిని విధుల నుండి తొలగించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ప్రజా సంఘాలను తల్లిదండ్రులను అందరిని ఏకం చేసి ఉద్యమం చేస్తామని అన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

**-ధర్మారం, నాగారం గ్రామాల్లో పరామర్శ**

**-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**

కోనరావుపేట,ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. గురు వారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మైలారం నర్సయ్య ఇటీవల బహ్రాయిన్‌లో గుండెపోటుతో మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నాగారం గ్రామానికి చెందిన మ్యాకల నరేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బాధిత కుటుంబాలకు అండగా, ఉండడంతో పాటు ప్రభుత్వం అదుకుంటామన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ లావణ్య, ఎంపీపీ చంద్రయ్యగౌడ్,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, సెస్ వైస్ ఛైర్మన్ తిరుపతి, జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరణ్‌రావు,ప్యాక్స్ వైస్ ఛైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్, నాయకులు ప్రతాపరెడ్డి, తాళ్లపల్లి శ్రీకాంత్, మాసం సుమన్,నాగుల రాజు, సిద్దంశెట్టి శ్రీనివాస్, శివతేజ గోపాల్‌రావు, బుగ్గయ్య, ప్రకాష్‌లు ఉన్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ 1901జూలై 6న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ వాద నేతలో ముఖ్యుడని, 1951లో జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునికి హిందుత్వ హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడన్నారు. హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడైన శ్యామ ముఖర్జీ జనసంఘ్ స్థాపించి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడన్నారు. ఒకే దేశంలో దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహి చలేగా అంటూ గర్జించిన మహా నాయకుడని,



అతని ఆచరణలు ఎంతో గొప్పవన్నారు. ఆయన చూపిన బాటలో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు, బీజేపీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను స్థానిక బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని సిరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు రాజ్యాంగాలు ఉండడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. జమ్మూకాశ్మీర్‌లో 370వ ఆర్టికల్ రద్దు కోసం ఆనాడే ముఖర్జీ ఉద్యమించిన తీరును, అంఖండ భారతావని కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైయం నాయకులు మల్యాల తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## బీజేపీ ఉపాధ్యక్షుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మెట్‌పల్లి పట్టణంలోని లైఫ్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంజుల అనే మహిళకు అత్యవసరంగా ఏ-పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలిసిన బీజేపీ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు గండె నవీన్‌కుమార్ రక్తదానం చేసి ఆదుకున్నాడు. నవీన్‌కుమార్ ఇప్పటి వరకు 22సార్లు రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన నవీన్‌ను రోగి బంధువులు, ఆస్పత్రి సిబ్బంది, బీజేపీ నాయకులు, యువజన సంఘాల నాయకులు అభినందించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను మున్సిపల్ పక్షాన బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్‌లతో పాటూ పలు పార్టీలకు చెందిన నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికోసం నిరంతరం



పోరాడిన గొప్ప మహనీయుడని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా తిరుమలవాసు

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ఇందూరి తిరుమలవాసును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసి, నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రజల్లో అవగాహన కల్పిస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు మైదిపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల పట్టణాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్ డే కేక్‌కట్ చేసి సంబురాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఏ.నయీం, నాయకులు భాజన్న, అమరేందర్, గంగనర్సయ్య, నర్సయ్య, వెంకట్, జబ్బార్, రియాజ్, వినయ్, అజయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం ఎస్ఐ చంద్రశేఖర్ బదిలీ

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్ఐగా విధులు నిర్వహించిన దేశ్ చంద్రశేఖర్ బదిలీ అయ్యారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దేశ్ చంద్రశేఖర్ ను హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంద కుంట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులను సిపి జారీ చేశారు.



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త:





మండలంలోని కరీంపేట గ్రామంలో గురువారం ఓ రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.... కరీంపేట గ్రామానికి చెందిన గడ్డం ఓదెలు తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి పొలానికి నీరు పెట్టడానికి వెళ్ళి తిరిగి రాకపోవడంతో ఆయన కుమారుడు వెళ్ళి చూడగా వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్ తో ఓదెలు మృతదేహం ఉండడంతో ఇరుగు పొరుగు వారికి సమాచారం అందించినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఓదెలు మృతి చెందిన ఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. కేశవపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఆర్డీఓకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌ల ఆర్డీఓ వినోద్‌కుమార్ ఇటీవల ఆర్మూర్‌కు బదిలీ అయ్యారు. కాగా ఆయనను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ డివిజన్ అధ్యక్షుడు పబ్బ శివానందం మాట్లాడుతూ ఆర్డీఓ కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌లలో మొట్టమొదటి ఆర్డీఓగా ప్రజల మన్ననలు పొందాడన్నారు. అనంతరం సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ రూపొందించిన వయోధికుల సంక్షేమ, రక్షణ చట్టం అవగాహన ప్రచార పోస్టర్లను, పిలుపు పుస్తకాలను ఆర్డీఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గంటేడి రాజమోహన్, లక్ష్మీనారాయణ, సైఫొద్దీన్, సాజిద్ అలీ, హన్మంత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కమలాకర్, సీనియర్ సిటీజన్స్, పెన్షనర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూనోసెస్ దినోత్సవ వేడుకలు

కోరుట, ప్రభాతవార్త



పట్టణంలోని పివి. నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసెస్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ టి.మాధవరావు పెంపుడు జంతువులతో ఎలా మెలగాలని, వాటి నుండి వ్యాధులు సోక కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల డీన్ డాక్టర్ టి.మాధవరావు, హెడ్ వీసీసీ నాగరాజు, ఫ్యాకల్టీ కృష్ణ ప్రసాద్, సుజాత సింగ్, జగన్ మోహన్‌రావులను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనతడుపుల చంద్రమోహన్, కుందారపు మహేందర్‌లు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌నాయకులు అనంత కృష్ణప్రసాద్, ఆడెపు మధు, మంచాల జగన్, రమ్య, ప్రేమలత, వెంకటరమణ, వేణు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



# ఘనంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ 61వ జన్మదినంను పురస్కరించుకొని రోటరీ క్లబ్,ఆపి, ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ,రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏవి ఎల్ ఎన్ చారీతో పాటు రోటరీ అసిస్టెంట్ గవర్నర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,నర్సింగ్ కళాశాల వార్డెన్ తిరుపతి నర్సింగ్ విద్యార్థినిలు అధ్యాపక బృందం అలాగే కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ మధులత,విద్యాలయం విద్యార్థినిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొక్కలు నాటిన



అనంతరం కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ మొక్కలు మన ప్రగతికి మెట్లుగా భావిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన హరిత హారం కార్య క్రమం 9వ విడత సంద ర్భంగా విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణలో భాగ స్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. సామా జిక సేవలు, రొటేరియన్,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఈ కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## తపస్ ఉపాధ్యాయ పురస్కారాలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే శుక్రవారం ఏడవ తేదిన స్థానిక విశ్వకర్మ భవన్లో సాయంత్రం ఐదు గంటలకు జిల్లాలో సేవలందిస్తున్న వివిధ కేటగిరీలో ప్రభుత్వ ఉపాద్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సన్మానిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా శాలువా జ్ఞాపిక,శాలువాతో ఘనంగా సత్కరించనున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణను పరామర్శించిన ప్రజాప్రతినిధులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్.జిరాం స్వర్గస్తులైన సందర్భంగా ఎల్.రమణను కలిసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి పరామర్శించిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి,సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య,కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ కునుమల్ల విజయ,కరీంనగర్ సూడ చైర్మన్,బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు,జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణరావు,నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య,కోరుట్ల సంబారి ప్రభాకర్,వైద్యులు డా.ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



పుట్టిన రోజు సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.సంజయ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొప్పుల ఈశ్వర్.

## గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎక్జిక్యూటివ్ సమావేశం

**హాజరైన జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గాంధీభవన్‌లో గురువారం నిర్వహించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎక్జిక్యూటివ్ సమా వేశానికి జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేం ధర్‌రెడ్డి హాజర య్యారు. సమావేశం అనంతరం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సునీతారావు రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,జగిత్యాల డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుక్కలకు ఆంటీ రాబిస్ ఇంజక్షన్స్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో ప్రపంచ పశుసాంక్రమిక వ్యాధుల (జూనోసిస్ డే) అవగా హన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెంపుడు జంతువులను హెల్త్ చెకప్,కుక్కలకు ఆంటీ రాబిస్ ఉచిత ఇంజక్షన్స్ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మంద మకరంద్,మున్సిపల్ కమిషనర్ నరేష్, జిల్లా పశువైద్య అధికారి గోపాల్‌కృష్ణ, డిప్యూటీ డిఎమ్ఎచ్‌వో శ్రీధర్,కౌన్సిలర్‌లు నవీన్,ప్రేమలత,వొద్ది శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జగిత్యాల పట్టణ అధ్యక్షులుగా జిట్టవేణి అరుణ్‌కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



విశ్వహిందూ పరిషత్ నగర సమావేశంలో జగిత్యాల పట్టణ నూతన అధ్యక్షులుగా జిట్టవేణి అరుణ్ కుమార్‌ను, నగర కార్య దర్శిగా గణపతి నరేంధర్ రాజును నియమించినట్లు జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం నగర సమావేశంలో ఆయన ఈ నియామక వివరాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి మామిడాల రాములు,నగర ఉపాద్యాక్షులు ముస్కరి ప్రశాంత్,గజోజి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని అంగడి బజార్ నుండి పంచాయతీ కార్మికులు ర్యాలీగా వచ్చి మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ జీవో 16 ప్రకారం పంచాయతీ కార్మికుల,ఉద్యోగుల జీతాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ వ్యవస్థను రద్దుచేసి కారోబార్,బిల్ కలెక్టర్‌ను సహాయ కార్యదర్శిగా నియమించాలని సర్వీసును క్రమబద్ధీకరించాలని కార్మికులందరికీ 19 వేల రూపాయల జీతం ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు కమటీ చంద్రశేఖర్,కడార్ల లక్ష్మికాంతచారి,నీసాని రవీంధర్,చెలిమల్ల బాపు,నేరెళ్ల మహేష్,గుడిసె దేవయ్య,నేరెళ్ల మోహన్,కనికరపు సత్తయ్య,నరసవ్వ,నవీన్,రూప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**ఆలయంలో అర్చనలు,పేదలకు వస్త్రాలు,గొడుగులు పంపిణీ**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ల అసోసియేషన్స్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు, గొడుగులు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,మాజీ మున్సి పల్ చైర్మన్ జిఆర్. దేశాయ్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.గణేష్‌నగర్‌లోని లక్ష్మి గణేష్, వెంకటేశ్వర మందిరాల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేరిట అర్చనలు చేయించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్,పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,సీనియర్ సిటిజన్స్ గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్.దేశాయ్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,ఎండి యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్,నాయకులు పి.సతీష్ రాజు,పూసాల అశోక్‌రావు, హన్మండ్లు,నరేంధర్‌రెడ్డి,కూసరి అనిల్,పంబాల రాంకుమార్, సమిండ్ల శ్రీనివాస్,బండారి విజయ్,పుప్పాల కిషోర్‌కుమార్, లైశెట్టి వెంకట్,కస్తూరి శ్రీమంజరి,బొబ్బాటి కరుణ,సీనియర్ సిటిజన్స్,పెన్షనర్ల టిబిసి జెఏసి,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ వైస్‌చైర్మెన్, బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు గురువారం పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంగాధర్, సుధాకర్‌గౌడ్, చిన్న రాజన్న, ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఎమ్మెల్సీ రమణను సిఎం కెసిఆర్ వెంటనే పరామర్శించాలి

### -పద్మశాలి మండలాధ్యక్షుడు మామిడాల దశరథం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

బిసి ఎమ్మెల్సీ రమణను సిఎం కెసిఆర్ వెంటనే పరామర్శించాలని పద్మశాలి సంఘ మల్లాపూర్ మండలాధ్యక్షుడు మామిడాల దశరథం తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాలజిల్లా ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడని ఇట్టి విషయం తెలిసిన బిసి వర్గానికి చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రమణను పరామర్శించకపోవడం బిసిలను చిన్న చూపు చూడటమేనని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ తక్షణమే ఎమ్మెల్సీ రమణను పరామర్శించాలని తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పశుసంక్రమిత వ్యాధుల దినోత్సవం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పశుసంక్రమిత వ్యాధుల దినోత్సవంను పురస్కరించుకుని వెటర్నిటి హాస్పిటల్ వద్ద వెటర్నటి వైద్యులచే పశువుల ద్వారా మానవులకు సంక్రమించే వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.జక్కన్న, డా.మనీషా, డా.శకింత్‌లను క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి ముత్యాల ఆనంద్‌రెడ్డి, క్యాషియర్ బండారి రాజ్‌కుమార్, సుంక మహేంధర్, ఏలేశ్వరం, వెంకటనర్సయ్య, నాంపల్లి చిన్న శ్రీనివాస్, అల్ రౌండర్ గంగాధర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ కార్మికుల నిరసన

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ కార్మికుల నా య్యమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు గ్రామ పంచాయితీ కార్మికులు ర్యాలీగా వెళ్ళి కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఓ భీమేష్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ మేరకు గ్రామ పంచాయితీ కార్మిక సంఘ ప్రధాన కార్యదరిశ ఉస్మాన్ మాట్లాడుతూ కార్మికుల నెలసరి వేతనంతో పెంచుతూ కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిజెపి పట్టణాధ్యక్షుడు రమేష్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈమేరకు బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రముఖ హిందూ జాతీయ వాదులలో ముఖ్యుడు భారతదేశంలో తొలి హిందూ జాతీయవాది పార్టీ జనసంగ్‌ను స్థాపించిన మహోన్నత నాయకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ నెహ్రూ పాకిస్థాన్‌తో చేసుకున్న ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా తన మంత్రి పదవిని



సైతం తృణపాయంగా వదిలేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు దొనికెల నవీన్, బిజెపి, బిజెవైఎం నాయకులు బొడ్ల రమేష్, ఆర్మూర్ రంజిత్, సుంకె ఆశోక్, పుల్ల సౌజన్య, గోపనవేని రమేష్‌యాదవ్, కలికోట శ్రీకాంత్, జంగుల అనిల్‌గౌడ్, కొల్లెపు శ్రీనివాస్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో..**

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కే ంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిజెపి మండ లాధ్యక్షుడు ముద్దం సత్య నారాయణ గౌడ్ గురువార పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవయ్య, డా.స్వామి, నవీన్, నాగరాజు, గుయ్య మల్లేష్, జోగ జగదీశ్వర్, ఎర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్రావుపేట్‌లో తెరాస యువజన విభాగ సమావేశం

### మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

### మండల అధ్యక్షుడు చెవుల రవీంధర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో బిఆర్ఎస్ గొల్లపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు చెవుల రవీంధర్ ఆధ్వర్యంలో గురువారం తెరాస యువజన విభాగ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యక్షులు రవీంధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల నాయకుడు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రతి గ్రామానికి అభివృద్ధి పనులు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కాబట్టి మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వచ్చే ఎన్నికల్లో యువజన విభాగం పటిష్టంగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బొల్లం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజల అవసరాలను గుర్తించి వారికి పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి పనిచేయాలని ప్రజల్లో ప్రభు



త్వంపై విశ్వాసాన్ని పెంపొ ందించే విధంగా ప్రజలకు అర్థమయ్యేలా తెలియ జేయాలని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 2001 నుండి తన రాజకీయ జీవితం ప్రారంభించి తెలంగాణ ఉద్యమంలో రాజీలేని పోరాటం జరిపి ఇప్పటివరకు ప్రతి ఎన్నికల్లో గెలుపొంది ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులు అందుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి వర్గంలో షెడ్యూల్డ్ కులాలు, ఆదివాసులు, బలహీనవర్గాల సంక్షేమ శాఖ మంత్రిగా స్థానం సంపాదించారని ధర్మపురి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు



వెళుతున్నారని అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సభ్యులు ఒరుగంటి అశోక్‌రావు, బిసి సెల్ మండలం అధ్యక్షుడు బలభక్తుల కిషన్, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు అవారి చందు, యూత్ ఉపాధ్యాక్షుడు కూన రాజేంధర్, స్థానిక ఎంపిటిసి గోలి గంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్, మాజీ ఎఎంసి అధ్యక్షుడు బోయపోతు గంగాధర్, బొల్లం గంగరాజం, అనంత రెడ్డి, గాజుల తిరుపతి, గోలి చుక్కయ్య, ఉల్లెంగుల రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

### దేవాలయాల్లో పూజలు, ఆసుపత్రిలో పండ్లు పంపిణీ, అన్నదానాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్‌కుమార్

జన్మదినం పురస్కరించుకొని గురువారం జగిత్యాల పట్టణంలో పలు దేవాలయాల యందు ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంచడం జరిగింది. అలాగే అన్నపూర్ణ సేవ ట్రస్ట్ వారికి రాగి జావా అందించి వారి ద్వారా హాస్పిటల్ యందు చికిత్స పొందుతున్న వారికి అందించడం జరిగింది. అలాగే మున్సిపల్ కార్యాలయం యందు జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, వివిధ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేయడం జరిగింది. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్న మన ప్రియతమన నేత, అభివృద్ధి ప్రధాత గౌరవ జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు, వివిధ ప్రజా ప్రతి నిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### -బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

నిత్యావసర వస్తుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఇట్టి ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని తెలిపారు. పేదలు నిత్యావసర సరుకుల కొనుగోలుకు భయపడుతున్నారాని నిత్యావసర సరుకుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించి పేదలకు అండగా నిలవాలే తప్ప వారిపై ఆర్థిక భారం మోపకూడదని హితవు పలికారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు లక్ష్మణ్, ప్రభాకర్, రాందాస్, కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక



చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాల కొరకు చొప్పదండి మండల స్థాయిలో నాలుగు ఐదు తేదిలలో ఎంపిక పోటీలు జరిగాయని అందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా ఎంపిక పోటీలకు పంపడం జరుగుతుందని మండల కన్వీనర్ జడ్పీహెచ్ఎస్‌బాలురు చొప్పదండి ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన నాల్గవ తరగతి విద్యార్థులు జి. మాళవిక, ఆర్ లాస్య, కె. సమన్విత, ఎ అనన్య (పిఎస్ గుమ్లాపూర్) వి. చక్రిత్ (లిటిల్ ఐలాండ్ స్కూల్) బి. బాలజి ఎంపి యుపిఎస్ భూపాలపట్నం, జిలాల స్థాయి పోటీలకు ఐదో తరగతి విద్యార్థులు బి. చరణ్, బి రోహిత్ పిఎస్ చొప్పదండి (బాలురు), డి. వరున్ ఎంపి యుపిఎస్ భూపాలపట్నం, పి హర్షిక్, ఏ. అశ్విత్, పిఎసస్ గుమ్లాపూర్, టి. జాహ్నవి ఏ. అక్షిత పిఎస్ రామలింగయ్యపల్లి నాల్గవ తరగతి విద్యార్థులకు ఈనెల 10న ఐదవ తరగతివిద్యార్థులకుఈనెల 11న డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ జిల్లా పోటీలకు ఎంపిక విద్యార్థులను మండల విద్యాధికారి వేణుకుమార్ జడ్పీహెచ్ఎస్ బాలుర చొప్పదండి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇ. కరుణ అభినందిస్తూ జిల్లా స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా జడ్పీహెచ్ఎస్ బాలురు చొప్పదండి ప్రధానోపాధ్యాయులు ఇ. కరుణ, మండల స్థాయి పోటీలకు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచినందుకు సంతోషిస్తూ వారికి ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు.




## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన నారాయణ రెడ్డి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి.ముస్త్యాల గ్రామానికి చెందిన ఆవునూరి విజయ్,సుందిళ్ళ గ్రామానికి చెందిన మాటూరి గట్టయ్య లు ఇటీవలె మరణించగా అదేవిధంగా రాజాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గే భూమయ్య అనారోగ్యంతో మరణించగా గరువారం రోజు వారి కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు.ఈ సంధర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొము రయ్య, సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, చందు, శ్రీనాథ్, సారయ్య, మనోజ్,రాజేష్,రమేష్,రాము,కొమురయ్య తదితరులు ఉన్నారు.

## పవనసుత రాజుకు ఘన సన్మానం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొనేరుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాదవుని పవనసుత రాజు (రిటైర్డు ఫారెస్టు ఆఫీసర్) లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర్బంగా కొనేరుపల్లి గ్రామ యువకులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. గతంలో గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పవనసుత రాజు మాట్లాడుతూ యువకులంతా సేవా దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసు వేణుగోపాల్, రాజు, గజ్జెల అశోక్, కనకట్ల నరేష్, నరేందర్, ఆకేష్, ఉమిందర్, శ్రీనివాస్, మునిందర్, అనిల్, శ్రీకాంత్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నివాళులు అర్పించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అథితులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ పేదల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేసాడని, స్వతంత్ర సమరయోదుడని, సంగ సంస్కర్త, రాజకీయ వేత్త, బిహర్‌లోని వెనుకబడిన వర్గం నుండి వచ్చారని అన్నారు. బారత పార్లమెంట్‌లో నలబై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధానిగా వ్యవహరించదాని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ ఎంపిటిసి తోడేటి రత్నం, కదారి రాజలింగం, శ్రీనివాస్, సంపత్,బాబు, తిరుపతి, అనిల్, నరేష్, రావన్, హరీష్, ప్రశాంత్‌మల్లేశం, రమేష్, శ్రావణ్, చిరంజీవి, సాగర్, శివ, సాయి, బంటి, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ మహిళా విభాగం అద్యక్షురాలిగా తోట సంధ్య

**- నియామక పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం**



గంగాధర ప్రభాతవార్త:
గంగాధర మండలంలోని మధురనగర్ గ్రామానికి చెందిన తోట సంధ్యను మహిళా సంఘం కాంగ్రెస్ అద్యక్షురాలిగా నియమిస్తూ నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అందించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఉత్తర్వుల మేరకు నియామక పత్రం అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం మహిళా కాంగ్రెస్ జిల్లా అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్నకు సంద్య కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మహిళా విభాగం అద్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలంటూ కేటిఆర్‌కు వినతి



గంగాధర ప్రభాతవార్త:
గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలంటూ గురువారం కల్వకుంట్ల తారకరామరావుకు వినతి పత్రం సమర్పించారు. గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానంటూ గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని హామీని నెరవేర్చాలని కెటి ఆర్‌కు వివరించారు. గర్శకుర్తి గ్రామం మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని వనరులు ఉన్నాయని జిల్లా మండల కేంద్రానికి వ్యాపారాలు జరుగుతున్నాయని అన్నారు. గర్శకుర్తి చుట్టుపక్కల 10 గ్రామాలు ఆనుకుని ఉన్నాయన్నారు. బౌగోళికంగా అన్ని వసతులు కూడా కలిగి ఉన్నాయని అన్నారు. గత 67 రోజులుగా నిరాహార దీక్షలు చెపడుతున్నామని ప్రజలందరి కోరిక మేరకే మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గర్శకుర్తి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.

## రైతుబీమా పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



గంగాధర ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి చేపట్టిన రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకెరవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రామానికి చెందిన గుంటుకు రవిందర్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా గురువారం మృతుని కుటుంబానికి ఇంటికి వెళ్లి ఐదు లక్షల ప్రమాదబీమా ప్రొసిడింగ్ అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్‌తో పాటు రైతుబీమా, రైతుబంధు పథకాలతో రైతులను ఆదుకుంటున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల జిల్లా స్థాయి పోటీలకు విన్నర్స్ విద్యార్థుల ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:
క్రీడా పాఠశాల క్రీడల పోటీల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్బంగా వేముల మాన్విత, పంజాల నవ్యశ్రీ, బత్తిని సిద్దార్థ, అనుపురం అక్షిత్, బూత్కూరి మనువర్దన్‌లను గురువారం పాఠశాల అవరణలో కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నర్సయ్య, ఉపాధ్యాయులు బోకే అందజేసి అభినందనలు తెలిపారు.

# పేదలకు భారంగా సిటీస్కాన్ సేవలు

**- రేడియాలజిస్ట్ లేక ఏరియా ఆసుపత్రిలో మూలనపడ్డ సిటీ స్కాన్**
**- పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు**
**- కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరుతున్న ప్రజలు**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సిటీ స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉండిపోవడంతో పేదలకు సిటీస్కాన్ సేవలు భారంగా మారాయి. నియోజకవర్గ ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులో ఉండే విధంగా వేములవాడ తిప్పాపూర్‌లో వంద పడకల ఏరియా ఆసుపత్రిని సకల సౌకర్యాలతో ప్రారంభించగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. నియోజకవర్గ స్థాయి ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తోన్న ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ సేవలు మాత్రం కానరావడం లేదు. ఇటీవల రేడియాలజిస్ట్ లేక సిటీ స్కానింగ్ నిరుపయోగంగా మారింది. గత మూడు నెలల నుండి రేడియాలజిస్టు రావడం లేదని దీంతో స్కానింగ్ చేసేవారు లేక మిషన్ మూలపడ్డట్లు తెలిసింది. సిటీ స్కానింగ్ అవసరం ఉన్నవారు ప్రైవేటు సెంటర్లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఏరియా ఆసుపత్రిలో పనిచేసే ఇద్దరు వైద్యులతో పాటు జిల్లా స్థాయి అధికారి యాజమాన్యంలో వేములవాడలో ఓ ప్రైవేటు సిటీ స్కాన్ నిర్వహణ కొనసాగుతుందని, అందువల్లనే ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ సేవలు అందించకుండా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పనిచేస్తే తమకు గిరాకీ పోతుందనే భయంతోనే రేడియాలజిస్టు రాకుండా ప్రయత్నిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలకు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు**

**- సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు**



పేద ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. వేలాది రూపాయలు వెచినచంచి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి వస్తుంది. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో సిటీస్కాన్ పనిచేయకుండా సేవలు అందించకుండా కొందరు ప్రైవేటు డాక్టర్లు పనిచేస్తున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రిలో రేడియాలజిస్టును నియమించి సేవలు అందించాలి.

**రేడియాలజిస్టు నియామకంపై ఉన్నతాధికారులకు నివేదించాం..**

**- మహేష్‌రావు, ఆసుపత్రి సూపరిండెంట్**



వేములవాడ ఏరియా ఆసుపత్రిలో సిటీస్కాన్ రేడియాలజిస్టు వెళ్లిపోవడంతో మరొకరిని నియమించాలని ఉన్నతాధికారులకు నివేదించాం. వారం రోజుల్లో ఆ పోస్టును నియమించి సిటీస్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం.

## బీసీ సంక్షేమ శాఖ బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ లాంగ్ టర్మ్ ప్రిలిమ్స్ కం మెయిన్స్ ఉచిత శిక్షణ కొరకు ఈనెల 10వ తేది వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత వెబ్‌సైట్ నందు ఈనెల 16న ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించబడునని సూచించారు.శిక్షణ తరగతులు 31/07/2023 నుండి 30/04/2024 వరకు బిసి స్టడీ సర్కిల్,ఉస్మానియా యూనివర్సిటి సెంటర్,ఓయు క్యాంపస్,తార్నాక,హైదరాబాద్‌లో ప్రారంభమవుతాయని తెలిపారు.హైదరాబాద్‌లోని ఓయూ సెంటర్లో మొత్తం 150 మంది,ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 50 నేరుగా,100 ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారని,లాడ్జింగ్,బోర్డింగ్,రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5 వేలు చెల్లించబడుతుంది.ప్రవేశం పొందిన అభ్యర్థులకు రూ.5 వేలు విలువైన పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ అందించబడుతాయని,లైబ్రరీ సౌకర్యం కూడా ఉంటుందని పేర్కొన్నారు.31 సంవత్సరాలు కంటే తక్కువ వయస్సు కలిగి గతంలో సివిల్ సర్వీస్(ఫిలిమ్స్) పరీక్షలలో ఉత్తీర్ణత సాధించన అభ్యర్థులు,సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) ఎగ్జామినేషన్ 2024 ఉచిత కోచింగ్లో డైరెక్ట్ అడ్మిషన్ ఇవ్వబడును.ఇందు కోసం బిసి స్టడీ సర్కిల్,ఓయు సెంటర్,హైదరాబాద్‌లో సంబంధిత పత్రాలతో 10/07/2023 లోపు నేరుగా అప్లికేషన్ సమర్పించవచ్చునని పేర్కొన్నారు.పరీక్ష ఫలితాలు 21/07/2023.శిక్షణ ప్రారంభం 31/07/2023.ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లకు 04027077929,7780359322 లను సంప్రదించండి.

## నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంకర్లు ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్**
**- బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంకర్లు నిబంధనల మేరకు ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించి జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 1672 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యాన్ని 1280 కోట్లు, 391 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 638 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. పంట రుణాల లక్ష్య సాధనలో 82.56 శాతం సాధించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరింత మెరుగ్గా రైతులకు రుణ సౌకర్యాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతు రుణాలపై బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించచారు. కెనరా బ్యాంక్, డిసిబి బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి, తెలంగాణ గ్రామీణ బ్యాంకులలోతక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను ఆరా తీశారు. ప్రయారిటీ సెక్టార్ కింద జిల్లాలో 3వేల 261 కోట్ల లక్ష్యానికి గాను 4వేల 31 కోట్ల రుణం అందించామని, 123.64శాతం మేర లక్ష్యం సాధించామని అధికారులు తెలిపారు. జిల్లాలోప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ చివరి నాటికి 812 స్వశక్తి సంఘాలకు 50 కోట్లు, మెప్మా కింద 32 సంఘాలకు 3కోట్ల 11లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. జూన్ చివరి నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలలో స్వశక్తి సంఘాలు 78.51శాతం పూర్తి చేసుకున్నాయని, దీనికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా మరిన్ని విషయాలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం 2023-24కు సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక వివరాలు తెలియజేశారు. వ్యవసాయ రంగంలో పంట రుణాలు 1854 కోటుల , టర్మ్ రుణాలు 330 కోట్లు, వ్యవసాయ సౌకర్యాల కల్పనకు 49 కోట్లు, ఇతర వ్యవసాయ పనులకు 409 కోట్లు, పరిశ్రమలకు 485 కోట్లు, ఇతర ప్రయారిటీ సెక్టార్ కింద 130 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్ 323 కోట్ల మొత్తం 3వేల 582 కోట్ల 95లక్షల రుణం అందించాల్సిందిగా వార్షిక ప్రణాళిక రూపొందించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మెనేజర్ సిహెచ్.వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీదర్, వివిధ బ్యాంకు మెనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులున్నారు.





## పెద్దపట్నం బ్రహ్మోత్సవానికి ఎమ్మెల్యే దాసరిని ఆహ్వానించిన ఆలయ కమిటి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఈనెల 11వ తేదిన జరిగే స్వామివారి పెద్దపట్నం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిని ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో, ఆలయ కమిటి సభ్యులు ఆహ్వాన పత్రిక ను అందించి ఆహ్వానించారు. అలాగే దేవస్థానం ధర్మకర్త కనికి రెడ్డి సతీష్ పెద్దపల్లిలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం యొక్క చిత్రపటాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, ఆలయ ఈవో సదయ్య, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్, కనికి రెడ్డి సతీష్, కర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కృష్ణానగర్,శివవీధి ఆల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని,ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేంధర్‌రెడ్డి స్థానిక కృష్ణానగర్‌లో శివవీధిలో ఆల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ బోనాల సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ దుర్గా మాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్రంలో బోనాలకు ప్రత్యేకత ఉందని,మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి అంబా భవాని అంబే భవాని తెలంగాణ సమర్పించి ఓ బంగారు బోనం జాతర జాతర బల్కంపేట ఎల్లమ్మ జాతర నృత్యాలు చాలా ఆకర్షించాయి.సుమారు 120 మంది విద్యార్థులు సంప్రదాయ దుస్తులను విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు.ప్రత్యేకంగా 50 మంది పోతురాజు వేషదారణలో విద్యార్థులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న వారికి మార్కెట్ ధరతో నష్టపరిహారం చెల్లించాలి

**- ఆర్డీవోకు వినతిపత్రం అందించిన పుట్టపాక గ్రామస్థులు**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతు ఆర్డీవో వీరబ్రహ్మాచారికి మండలంలోని పుట్టపాక గ్రామస్థులు వినతిపత్రం అందించారు. గురువారం ఆర్డీవో ఆద్వర్యంలో గ్రీన్‌ఫీల్డుహైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామపంచాయితీ కార ్యలయం వద్ద ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే మూలంగా పుట్టపాక గ్రామంలో చాలా విలువైన భూములను రైతులు కోల్పోవలసి వస్తుందని తమ భూములు మంథని - పెద్దపల్లి ప్రధానరహదారి అనుకుని ఉన్నాయని వీటివిలువ ప్రస్తుతం ఎకరానికి రూ.50నుండి 60లక్షల వరకు ఉంటుందన్నారు. తమ భూముల్లో రెండు పంటలు పండుతాయని వీటిలో బోర్లు, పైపులైన్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయ భూములతో పాటు నివాస గృహాలు కూడ పోతున్నాయని వీటికి కూడ మార్కెట్ ధరను చెల్లించాలని వారు కోరారు. సరైన ధరతో తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని వారు కోరారు. తమకు సరైనవిధంగా న్యాయం చేయాలని గ్రామస్థులు ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత శ్రీనివాస్, ఎంపిటిసి పెగడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్‌తో పాటు భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.



# నాయకత్వపు లక్షణాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త :**

నాయకత్వ లక్షణాలు, భావ ప్రసారం పద్ధతులు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, వ్యక్తిత్వతాన్ని పరిగణిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. సమాజంలో ప్రతినిధులు పోషించే పాత్రను, నిర్వర్తించే విధులను పాఠశాలలో ఎన్నికోబడిన క్యాప్టెన్‌లు, వైస్ క్యాప్టెన్‌లు నిర్వరిస్తారని, పాఠశాల పురేఓగతికి చేయూతనిస్తారని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వపు లక్షణాలను పెంపొందించామని, వెలికితీసామని, వాటిని సద్వినియోగం పర్చేలా వివిధ స్థాయిలలో నిర్వహింపబడిన ఎన్నికలలో పాల్గొని



జయకేతనం ఎగరవేసారని చెప్పారు. ధృవ హౌస్ కెప్టెన్ కె.మహాలక్ష్మి, ధృవ హౌస్ వైస్ కెప్టెన్ సాయి సహస్ర, లక్ష్య హౌస్ కెప్టెన్ ఎం.ఆద్విక, లక్ష్య హౌస్ వైస్ కెప్టెన్ సాన్వి, సరస్ హౌస్ కెప్టెన్ ఎస్.సహస్ర, సరస్ హౌస్ వైస్ కెప్టెన్ శ్రేయస్‌రాజ్, తేజస్ హౌస్ కెప్టెన్ టి.అభిరామ్‌రెడ్డి, తేజస్ హౌస్ వైస్ కెప్టెన్ డి.అన్విత్‌రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేసారని, పాఠశాలలో నిర్వర్తించే పలు బాధ్యతలను తెలపడం జరిగిందని, అత్యుత్తమంగా వ్యవహరించి సంస్థ అభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. నూతనంగా ఎంపికైన కెప్టెన్‌లకు, వైస్ కెప్టెన్‌లకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులు డే కేర్ సెంటర్‌ను వినియోగించుకోవాలి

**-అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్**

**కరీంనగర్ ప్రభాతవార్త:**

జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను వయో వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాప్రసాద్ లాల్ తెలిపారు. గురువారం జడ్పి క్వార్టర్స్‌లోని డే కేర్ సెంటర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుండి మొదలైన జీవన ప్రమాణం తిరిగి వృద్ధాప్యంతో బాల్యంలోకే తిరిగి వెలుతుందని, ఈ వృద్ధాప్యంలో ఉన్న వారిని కొంత చేదుడుగా నిలిచేలా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్



కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కల్పించిన సదుపాయాలు బాగున్నాయని, దీనిని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.మోహన్‌రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ కేశవ రెడ్డి, రెడ్ క్రాస్ ట్రెజరర్ శ్రీహరి రెడ్డి, స్టేట్ ఇసి మెంబర్ ఈవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్‌లో ఇంట్లో దొంగల బీభత్సం

**- ఆరున్నర తులాల బంగారం,**

**25తులాల వెండి, 11లక్షల నగదు అపహరణ**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అల్లిపూర్ గ్రామంలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు బీభత్సం చేశారు. అల్లీపూర్‌కు చెందిన ఈగ మల్లారెడ్డి రిటైర్డు సింగరేణి ఉద్యోగి. తన బంధువుల ఇంటికి గోదావరిఖనికి వెళ్లగా, గుర్తు తెలియని దుండగులు ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించి, ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న ఆరున్నర తులాల బంగారం ఆభరణాలు, 25 తులాల వెండి ఆభరణాలు, నగదు 11లక్షలను దొంగలు ఎత్తుకెళ్లారు. మల్లారెడ్డి ఇటీవల ఎక్కడో కొన్న స్థలానికి డబ్బులు కట్టాలని ముందే తీసుకొచ్చి ఇంట్లో పెట్టాడు. అనుకోకుండా సంఘటన జరిగి బాధిత కుటుంబం పెద్ద ఎత్తున నష్టపోయింది. సిఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ విజయేందర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షుప్తంగా పరిశీలించి విచారణ చేస్తున్నారు. క్లూస్ టీం ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ బృందాలు అల్లీపూర్‌కు చేరుకొని దొంగలను పసిగట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా కూడా పక్కా సమాచారం మేరకు అన్ని తెలుసుకొని ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన జగదడీష్ దొంగతనాలను అరికట్టడంలో అన్ని రకాల అవగాహన ఉన్నది. ఇక్కడ పని చేసిన కాలంలో దొంగతనం విషయంలో చాలా చాకచక్యంగా వ్యవహరించి, దొంగలను పట్టుకొని ఉన్నతాధికారుల మన్ననలు పొందిన అధికారి జగదీష్. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు.

## సమ్మెలోకి దిగిన గ్రామ పంచాయతీ సిబ్బంది

**- సమస్యలను పరిష్కరించాలి**

**- కారోబార్ల మండల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్**



**ముత్తారం, ప్రభాతవార్త.**

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది గురువారం సమ్మెలోకి దిగారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి పిలుపు మేరకు మండలంలోని కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్త సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కారోబార్ల మండల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19వేలను వేతనంగా చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బికలెక్టర్లకు రూ.19,500 చెల్లించాలని డిమాండ్‌చేశారు. జీవొఓ నెంబర్ 51ని సవరించచి మల్టిపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని, సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారోబార్లు ఎన్‌రెడ్డి సత్యనారాయణ, తుంగాని శంకర్, తూండ్ల సతీష్, రజనీ కాంత్, ఎనగందుల వెంకటేష్, గజ్జెల రాజ్‌కుమార్, మల్యాల నాగం, పందుల సంజీవ్, పంచాయతీ సిబ్బంది, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్స్, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ వర్ధంతి




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబుతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అరుణ్‌కుమార్, లింగంపల్లి బాబు మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాని పూజ్య బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని, భారతదేశానికి అనగారిన వర్గాలకు వారు చేసిన కృషి మరువలేనిదని, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పదవులు చేపట్టి పదవులకే వన్నెతెచ్చారని, తెలంగాణ సాధనలో వారి కుమార్తె అయిన మీర కుమార్ ముఖ్య భూమిక పోషించారని, స్పీకర్‌గా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో బిల్లు పాస్ కావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్‌నాయక్, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్దం, దండి రవీందర్, గంగుల దిలీప్ కుమార్, దీకొండ శేఖర్, కుంభాల రాజ్‌కుమార్, సానాది వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం త్రాగి వాహనాలు నడిపితే లైసెన్సు రద్దు చేయబడుతుంది

**- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

కరీంనగర్ సిపి ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్ గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో దొరికిన 115 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దాని వల్ల వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉంది కనుక వారి కుటుంబసభ్యులకు మద్యం త్రాగి వాహనాలు నడుపితే ప్రమాదాలు ఏవిధంగా జరుగుతాయో వారికి వివరించడం జరిగింది. మద్యం త్రాగి వాహనం నడిపినచో కోర్టు ఆదేశాల మేరకు వారి యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది అని, జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 10 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని, కావున ఒక వేళ త్రాగి ఉంటె డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్ళకుండా ఆటోలలో వెళ్లాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్ హెచ్చరించారు.

# పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి

**- టిఎస్‌సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్**

**- ముత్తారం తహశీల్దార్‌కు యూనియన్ డైరీ అందజేత**



**ముత్తారం, ప్రభాతవార్త.**

పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్ఈయు) జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్‌కు ఆయన టిఎస్‌సిపిఎస్ఈయు యూనియన్ డైరీని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 16న ప్రారంభమవుతున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుకొని జులై 31 వరకు అన్ని జిల్లాల్లోని ఉద్యోగులందరినీ సమీకరించాలని, తద్వారా ఉద్యోగులు కోరుకుంటున్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే ఆకాంక్షను వ్యక్తపరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని 1,72,000 పై చిలుకు ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం ఎంతో తీవ్ర నష్టం కలిగిస్తుందని, తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. గత రెండు దశాబ్దాల కాలం నుంచి సిపిఎస్ రద్దు కోరుతూ అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. రథయాత్ర ముగిసిన వెంటనే ఆగస్టు 12వ తేదీన రాష్ట్ర రాజధానిలో ఒక మహాసభ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యోగులకు సిపిఎస్ విధానం ఒక గొడ్డలి పెట్టులా మారిందని, పాత పెన్షన్ మాత్రమే సామాజిక భద్రతను ఇస్తుందంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భవానీ, డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్, ఆర్ఐ రాజిరెడ్డి, శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, రెవెన్యూ ఉద్యోగులున్నారు.

## గ్రామాల్లో పర్యటించిన ఎంపిడిఓ రమాదేవి



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంలో చేపట్టిన డ్రైనేజీల చివరన ఇంకుడు గుంతల నిర్మాణం చేయడానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించడం కోసం మండలంలోని పలు గ్రామాల్లో ఎంపిడిఓ రమాదేవి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీలోని కలుషిత నీరు (బ్లాక్ వాటర్) చెరువులోని నీళ్లలో కలువకుండా, డ్రైనేజీ చివరల్లో మురికి కూపాలు ఏర్పడకుండా ప్రతీ డ్రైనేజీ చివర్లో ఇంకుడు గుంతలు నిర్మించి గ్రామంలో డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి చర్యలు చేపట్టామని, ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి అయిందని, ఇంకా అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించడానికి, అలాగే నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించడానికి మండలంలో పర్యటించినట్లు తెలిపారు.

## కెటిఆర్‌ను కలిసిన దళిత సంఘాల నాయకులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

సిరిసిల్ల పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్‌ను ముస్తాబాద్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్, గూడూరు సర్పంచ్ చాకలి రమేష్‌లు గురువారం కలిశారు. మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనానికి గతంలో మంజూరు చేసిన నిధులతో లెంటల్ లెవల్ వరకు పూర్తయి అసంపూర్తి నిర్మాణంతో ఆగిపోయి మండలంలో పదహారు వేల జనాభా కలిగి ఉన్న దళితుల సమస్యల పరిష్కారానికి అనువైన చోటు లేక ఇబ్బందులు పడుతున్నామని, నిధుల కొరతతో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించగా, మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించారని మండల అంబేద్కర్ సంఘాల నాయకులు తెలిపారు.

## నేడు ఖమ్మంపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

**- సర్పంచ్ సముద్రాల రమేష్**

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ సముద్రాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. లేబర్ కార్డుకలిగి ఉన్న వారికి మాత్రమే ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య శిబిరంలో పాల్గొనే వారు లేబర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఖమ్మంపల్లి పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## మృత్యువు తో పోరాడి ఓడిన చిన్నారి కారుపాకల సిద్ధార్థ

**మొన్న తండ్రి-నేడు కొడుకు మృతి**

**లారీ రూపంలో వెంటాడిన మృత్యువు**

**శోకసంద్రంలో ఉమ్మడి కల్వచర్ల ప్రజలు**



**రామగిరి-ప్రభాతవార్త**

రామగిరి మండలం లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సిద్ధార్థ గత ఏడు రోజుల నుండి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ గురువారం రోజు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచాడు.ఏడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారుపాకల సతీష్ (35) అతని కొడుకు కారుపాకల సిద్ధార్థ (05) ని కల్వచర్ల లోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా సమారు రాత్రి ఎనిమిది గంటల ప్రాంతం లో లారీ ఢీ కొట్టడంతో కారుపాకల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు కారుపాకల సిద్ధార్థ రెండు కాళ్ళు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి.ఓ వైపు భర్త మృతదేహం మరోవైపు రక్తపు మడుగులో పడి ఉన్న కొడుకు ని చూసి ఆ మాతృమూర్తి గుండెలు పెకటిల్లేల రోదిస్తున్న తీరు పలువూరిని కంటతడి పెట్టించింది.వెంటనే స్థానికులు చిన్నారి సిద్ధార్థ ని పెద్దపల్లి లోని హాస్పిటల్ కి తీసుకెళ్ళగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించారు.ఏడు రోజుల నుండి చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో గురువారం రోజు మృతిచెందాడు.చిన్నారి సిద్ధార్థ మరణ వార్త తెలియడంతో మండలంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.రెండు ప్రాణాలను కోల్పోయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులు,స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ గీతాంజలి**



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ మండల వైద్యాధికారి డాక్టర్ బత్తుల గీతాంజలి మండల ప్రజలను కోరారు. ఈ సీజన్‌లో ఇంటి చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడుతూ, ఖాళీ కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, నీటి తొట్టిల్లో, పాత టైర్లలో వర్షపు నీరు నిల్వ ఉండి లార్వా ఏర్పడి తద్వారా దోమలు వృద్ధి చెంది, ఆ దోమలతో డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని, కావునా వీటి పట్ల ప్రజలు అమ్మ మత్తంగా ఉండాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలని, అలర్జీ, అస్తమా సమస్యలు ఉన్న వారు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని, చేతులను శుభ్రంగా కడిగిన తర్వాతే ఆహార పదార్థాలు తీసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు కాకుండా వేడి, వేడిగా ఎప్పటికప్పుడు చేసుకున్నవి భుజించాలని, ముఖ్యంగా విష జ్వరాలు, డయేరియా ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఒళ్లు నొప్పులు, సర్ది, దగ్గు, జ్వరం లక్షణాలు కనబడితే వెంటనే దగ్గరలోని హెల్త్ సబ్ సెంటర్‌కు గాను పోతుగల్‌లోని పిహెచ్‌సికి రావాలని మండల ప్రజలకు డాక్టర్ గీతాంజలి సూచించారు.

## నిరవధిక సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు




**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ముందు కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన జిల్లా నాయకుడు గణేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా, సమ్మె నోటీసులు ఇచ్చినా సమస్య పరిష్కారం కానందునే నిరవధిక సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని, కార్మికుల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా కార్మికులు సిద్ధంగా ఉన్నారని, వారి సమస్యలు, డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెకు మా పూర్తి మద్ధతు ఉంటుందని తెలిపారు. కార్మికుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తదితరులు మద్ధతు తెలుపగా, మండల కార్మిక నాయకులతోపాటు పలు గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో బోరు నిర్మాణం పనులను ప్రారంభించిన సర్పంచ్



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని రాంరెడ్డి కాలనీ, సందరెల్లిలో గురువారం సర్పంచ్ సముద్రాల రమేష్‌చేతుల మీదుగా బోరు బావి నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఆయా కాలనీల్లో ప్రజలు నీటి సమస్యతో బాధ పడొద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి, బోరు నిర్మాణం పనులను ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ సర్పంచ్ తీర్థాల లక్ష్మయ్య, గ్రామస్తులున్నారు.

# బీజేపీ, కాంగ్రేస్ పార్టీలకు ధరణిపై అవగాహన లేదు

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీకి బలం, బలగం కార్యకర్తలే అని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని నిజాయితీగూడెం, పెద్దూరుపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్యామంతుల శ్రీనివాస్, కెమసారం కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు హాజరై మాట్లాడుతూ ధరణి పోర్టల్‌పై అవగాహన లేని పార్టీలు బీజేపీ, కాంగ్రేస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భూ ప్రక్షాళనలో భాగంగా ధరణి పోర్టల్‌ని అమలు చేయడం జరిగిందన్నారు. 1952వ సంవత్సరంలో నిజాం రాజు భూ ప్రక్షాళన చేసి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఆనాడు సేతువాత్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. ఏ ప్రభుత్వం తీసుకోని గొప్ప నిర్ణయం ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ద్వారా చేయడం జరిగిందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా తెలంగాణ రైతుకు తన భూమిపై సంపూర్ణమైన హక్కుని ఎవరు కూడా తొలగించని విధంగా కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతుకు ఉన్నటువంటి భూములను ఏఅధికారి కూడా మార్చడానికి వీలులేకుండా నియమాలను తేవడం జరిగిందన్నారు. ధరణి ద్వారా ఒకరైతు వ్యవసాయ భూమి కొని రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే కొత్త పాస్‌బుక్, మోటేషన్ రెండు ఒకేసారి జరిగే విధంగా చేయడం జరిగిందని, ధరణిపోర్టల్ ద్వారానే తెలంగాణ రైతులకు రైతుభీమా, రైతుబంధు పైసలు సకాలంలో వారి ఖాతాలలో ఆన్లైన్ ద్వారా డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. కాంగ్రేస్, బీజేపీ పార్టీలు తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతు ధరణిపై బీజేపీ, కాంగ్రేస్ చేసే ఆరోపణలను పట్టించుకోవద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతుల యొక్క సంక్షేమ పథకాలలో భాగంగానే ఈ ధరణి పోర్టల్‌ని అమలు చేయడం జరిగిందన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో డాక్టర్ రసమయి బాలకిషన్, పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దూరుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని జివి.రామకృష్ణారావు పరిశీలి ంచారు. అంగన్వాడిలోని పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ గడ్డి రేణుకగణేష్, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్‌ముఖర్జీ 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జీ గడ్డం నాగరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్, నహీ చలేంగే' అనే నినాదాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యామప్రసాద్‌ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పాని తిరుపతి, సీనియర్ నాయకులు కొత్తిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల కోటేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, నందగిరి బలరాం, ముంజంపల్లి పోలింగ్ బూత్ అధ్యక్షుడు పిట్టల నరేష్, ఎడేల్లి సంపత్, సంతు పాల్గొన్నారు.

### -బీజేపీ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం వర్థంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త : మండలకేంద్రంలోని తూర్పుదర్వాజ వద్ద గురువారం డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ వర్థంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ దళితుల అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షుడు రొడ్డ ఆంజనేయులు, బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ మండల నాయకులు ప్రదీప్‌యాదవ్, రమేష్‌పటేల్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు..
# రాహుల్ రాజకీయ భవిష్యత్తును పక్కనపెట్టిన ఘనత సోనియాది

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ తల్లుల కడుపుకోత ఆపాలని, వారి పిల్లలు బాగుండాలి తెలంగాణలోని ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరి రాష్ట్రంలోని 80 శాతం మంది బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులు బాగుపడాలని రాహుల్ రాజకీయ భవిష్యత్తును పక్కనపెట్టి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీదని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన గురువారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట, ముచ్చర్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెకె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామాకాలు లాంటి ఎన్నో ఆశయాలతో తెలంగాణ సాధించుకుంటే నేడు దొంగల పాలయిందని ఆరోపించారు. రాష్ట్రంలో నేడు లాండ్, ఇసుక, లిక్కరు, చేనేత మాఫియాలు కొనసాగుతున్నాయని కెపిఆర్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు సైకిల్ లేని వాళ్లు నేడు కార్లలో తిరుగుతున్నారని, ఇళ్లు లేని వారు భూ కబ్జాలు చేసి పెద్ద పెద్ద ఇళ్లు కట్టుకుంటున్నారని మండిపడ్డారు. రూ. 1.25వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కెసిఆర్ 40వేల కోట్ల కమీషన్లు దండుకున్నారని విమర్శించారు. అది కాళేశ్వరం కాదు రాష్ట్ర ప్రజల పాలిట శనేశ్వరమన్నారు. ఒక్క ఎకరాకు నీళ్లు అందించడానికి రైతులు రూ. 50వేలు చెల్లించాల్సి వస్తుందని అది సాధ్యపడుతదా రైతులే సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్, దేశంలోని బిజెపిలు ఒక్కటేనన్నారు. లిక్కరు స్కాం నుండి తన బిడ్డను కాపాడుకోవడానికి బిజెపి నాయకుల కాళ్లు మొక్కుతున్నారని దయ్యబట్టారు. రాష్ట్రంలో కుటుంబపాలన నడుస్తుందని రానున్న ఎన్నికలలో దానికి చమరగీతం పాడాలని కోరారు. రానున్న ఎన్నికలలో బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలకు పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకోవాలన్నారు, కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖం గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌లు పాల్గొని కేక్‌కట్ చేశారు.జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,పట్టణ నాయకులు,అర్బన్,రూరల్,మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ గొప్ప మేధావి

**సుడా చైర్మన్ జివిఆర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త : దేశ ఉపప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ సేవలు గొప్పనైనవని, యువత ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరుపల్లి మోహన్ తెలిపారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో బాబుజగ్జీవన్‌రామ్ వర్థంతి వేడుకలు ఉత్సవకమిటీ అధ్యక్షుడు రొడ్డ అంజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఉపప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ దేశ అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు, ఎంపీటీసీ ఉండంటి సులోచనశ్యామ్సున్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బాబుజగ్జీవన్‌రామ్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు రొడ్డ అంజి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మోదుంపెల్లి బాబు, వార్డు మెంబర్ బిల్లవేణి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరెపల్లి కిరణ్, తాజోద్దీన్, క్రాంతి, రఘునాథ్, రమేష్, జేరిపోతుల సునీల్, నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## ఓదెలలో గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె బాట

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు ఓదెల మండలంలోని 22 గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ సిబ్బంది ఎన్నో కష్టాలు ఎదుర్కొని విపరీతమైనటువంటి దుర్గంధ వాసనలో పనిచేస్తున్నారని వారికి శ్రమకు తగ్గట్టుగా కార్మికులకు చట్టపరమైన, న్యాయపరమైన హక్కులు కల్పించాలని, గ్రామపంచాయితీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ ప్రకారం 19వేల రూపాయలను వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 పంపు ఆపరేటర్లకు ఎలక్ట్రిషన్ అలాగే డ్రైవర్‌లకు కారోబార్, బిల్ కలెక్టర్ కు 19500 నిర్ణయించాలని గ్రామ పంచాయితీ కార్మికులు ప్రమాదం జరిగిన మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని గ్రామపంచాయితీ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగో లేబర్ కోడ్ ను తక్షణమే రద్దు చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బంది అన్ని కార్మికుల చట్టాలను అమలు చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా, గ్రాడ్యుయేట్ గా గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆదివారం, పండుగ సెలవులను జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అమలు పరచడం కోసం కృషి చేసిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రామ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే, దాన్ని అమలు పరచడం కోసం కృషి చేసిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని దళిత సంఘాల నాయకులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ సమీపంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద, అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్ర పటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, టిబిజికెఎస్ జిఎం కమిటీ మెంబర్ వడ్డెపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ప్రధానంగా దళిత బహున వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. కార్యక్రమంలో నాతరి రాయమల్లు, శనిగరం రామస్వామి, మంతెన లింగయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, గొర్రె నర్సింగ రావు, రాసపల్లి రవి కుమార్, నాతరి ఆదిత్య తదితరులున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల నాయకులను

# అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

**-ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించిన మండల బీజేవైఎం అధ్యక్షుడు ఆంజనేయులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

జిల్లాకు మంత్రి కేటీఆర్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో తీవ్రంగా ఖండించారు. బిజెపి అభివృద్ధిని కోరుకుంటుంది కానీ అభివృద్ధి మాటున అక్రమాలను సహించేది లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రతిపక్షాలుగా అది మా హక్కు కానీ ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేయడం ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పర్యటనకు వచ్చి ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం విడ్డూరమని మండిపడ్డారు. ఇది మంత్రి కేటీఆర్‌కు అలవాటుగా మారిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లెల్ల దళిత కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు బీజేవైయం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అతని వెంట గుర్రం రాజు తదితరులు ఉన్నారు.

## నాంపల్లి పాఠశాలను సందర్శించిన బీసీ విద్యార్థి సంఘం నేతలు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం నాంపల్లి ప్రాథమిక పాఠశాలను బీసీ విద్యార్థి సంఘం నేతలు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురాజు అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా చేస్తున్న వంట పూర్తిగా కుల్లిన కూరగాయలతో చేస్తున్నారని, మెనూ పాటించడం లేదన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేరన్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. వెంటనే ఎంఈవో విద్యార్థులకు ఆరోగ్యవంతమన భోజనంతో పాటు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ హెచ్‌ఎం అవార్డు తీసుకున్న ఎం.వత్సలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు దిలీప్, అనిల్, సాయి శివ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ దినోత్సవం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని బద్దిపోచమ్మ వీధి అంగన్వాడీ కేంద్రంలో గ్రామ ఆరోగ్య పారిశుధ్యం మరియు పోషణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. 27 వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ హాజరై మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు తల్లులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నిర్మూలనకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి విజయ్ కుమార్, ఏఎన్ఎం సృజన, ఆశా విజయ, అంగన్వాడీ టీచర్లు కె.మునెమ్మ, ఎస్.మీనాక్షి, ఆయా రజిత, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికై పంచాయతీ కార్మికుల సమ్మె

**- సమ్మెను ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



**వేములవాడ, ప్రభాతవార్త :**

రాష్ట్రీయత సమ్మెలో భాగంగా వేములవాడ పట్టణంలోని సినారె కళామందిర్ ముందు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం సమ్మె చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పూలమాల వేసి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారికి 15 వేల వేతనం అందించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, పంచాయతీ ఉద్యోగ సంఘం నాయకులు మహేష్, శేఖర్‌తో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు అసెంబ్లీ సీట్లు బిసిలకు కేటాయించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రంలో ఓబిసి (బిసి)ల జనాభా శాతం సగటు 50శాతానికి పైమాటేనని, కొన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజక వర్గాల్లో అయితే 60శాతం నుంచి 75శాతం వరకు బిసి ఓటర్లు ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్య విషయానికి వచ్చినప్పుడు బిసిల వాటా 15శాతం మించడం లేదని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు అసెంబ్లీ సీట్లు బిసిలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య మాట్లాడారు. బిసిలు మొదటి నుంచి కాంగ్రెస్ పక్షాన ఉన్నారని, 1978లో దేశమంతా కాంగ్రెస్ ఓడినప్పటికీ రెడ్డి కాంగ్రెస్ పేరుతో 90శాతం రెడ్లు ఇందిరమ్మ నాయకత్వాన్ని వ్యతిరేకించినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఓబిసిలు ఇందిరమ్మకు అండగా నిలిచి కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. ఇలాంటి ఎన్నో ఉదాహరణల్లో బిసి (ఓబిసి)లు కాంగ్రెస్ పార్టీకి వెనుదన్నుగా నిలిచారని, బిసిల ప్రాతినిధ్యం మాత్రమే ఏఎన్నికల్లోనైనా గెలుపునిస్తుందని, అందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనమని, ఆ విధమైన ఫలితాలను తెలంగాణలో ఉండాలంటే బిసిలకు పెద్ద పీట వేయాలని కోరారు. నేడు కాంగ్రెస్ అధిష్టానం, రాహుల్ గాంధీ పార్టీలో ఓబిసి (బిసి)ల వాటాకు సంపూర్ణ మద్ధతును తెలియజేస్తున్నామని, ఓబిసిల జనగణనకు హామీ ఇచ్చి మనలో మనో ధైర్యాన్ని నింపారని,అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేణి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ కుమార్, ఎస్‌పి రాజయ్య గౌడ్, వేముల రాజు, పిఎస్ విజయ్‌కుమార్, ప్రశాంత్, వెంకట్ తదితరులున్నారు.

## గుండెపోటుతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని తాడూరులో ఉన్న సాయుధ దళ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ గుండెపోటుతో మృతిచెందారు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని సాయుధ దళ కేంద్రంలో పదిలం సుధాకర్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించేలోపు సుధాకర్ మృతిచెందాడు. 1995 బ్యాచ్‌కు చెందిన సుధాకర్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సాయుధ బలగాల ఇంచార్జి సిఐ కుమారస్వామి తెలిపారు.

## పారదర్శకంగా నియోజకవర్గంలో 100 దళితబంధు యూనిట్ల పంపిణీ

**- రానున్న రోజుల్లో మరో 1100 మందికి కేటాయింపు**

**- దళిత బంధు పథకంలో బస్ యూనిట్ ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, కొప్పుల, ఎమ్మెల్యే రమేష్**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

పారదర్శకంగా నియోజకవర్గంలో 100 దళితబంధు యూనిట్ల పంపిణీ చేశామని, రానున్న రోజుల్లో మరో 1100 మందికి దళితబంధు కేటాయింపు చేయనున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. దళితబంధు కార్యక్రమంలో భాగంగా చందుర్తి గ్రామానికి చెందిన రాగుల సాగర్, నేరెళ్ల శేఖర్‌లకు కేటాయించిన దళితబంధు పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన బస్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్మనుల జింతం కళ, రామతీర్థపు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని శ్రీశివభక్త మార్కండేయ శివ పంచాయతన దేవస్థానం, బ్రహ్మంగారి దేవస్థానం అభివృద్ధికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి 20 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, మెడికల్ రాజిరెడ్డి, భరత్, గుండెల్లి శ్రీనివాస్, కట్ట ప్రవీణ్, మార్కండేయ సంఘం అధ్యక్షుడు గుండెల్లి రవి, ఉపాధ్యక్షులు దానపెల్లి రవీందర్, కాసర్ల అరుణ , మొగులోజి నర్సయ్య, శ్రీధర్, వేణు, శ్రీనివాస్, అంజయ్య, నర్సయ్య, సత్తయ్య, గుండెల్లి రాజు, మదూరి రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- మండల పశువైద్యాధికారి నితిన్ కుమార్**



**చందుర్తి, ప్రభాతవార్త :**
పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి నితిన్ కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పశు సంక్రమణ వ్యాధుల దినోత్సవం( ప్రపంచ జూనోసిస్ డే) సందర్భంగా గురువారం విద్యార్థులకు, పశు, పక్ష్యాదుల ద్వారా సంక్రమించే వ్యాధులపై మండల పశువైద్యాధికారి డాక్టర్ నితిన్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలో నేడు పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయని, అయితే వాటి ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలని లేకుంటే మన ప్రాణాలకు ముప్పు తప్పదన్నారు. పెంపుడు జంతువుల నుండి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పించేందుకు యేటా జులై 6న ప్రపంచ జూనోసిస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నిత్యం మనం పశుపక్ష్యాదులతో సమయం కేటాయిస్తున్నప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో పంఎచుకునే కుక్కలు, పిల్లులు తదితర జంతువులకు వెటర్నరీ వైద్యుల సలహాలతో ప్రతి సంవత్సరం టీకాలను వేయించుకోవాలన్నారు. కొన్ని టీకాలు మూడు, ఆరు నెలలకోసారి వేయించే టీకాలు ఉంటాయని, ఎప్పటికప్పుడు టీకాలు వేయించడం మంచిదని, కుక్క, పిల్లులు కాటుకు దూరంగా ఉండాలన్నారు. పశు పోషణ చేసుకునేవారు గొర్రెలు, మేకలు, తెల్ల, నల్ల జాతి పశువులకు టీకాలు మందులు క్రమం తప్పకుండా వేయించాలని, కుక్క, పిల్లులు కాటు వేస్తే వెంటనే వైద్యుల సాయంతో వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. మూగ జీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరం అన్నారు. మనం ఎంతో అభిమానంగా పెంచుకొనే శునకాల నుంచి రేబీస్, గజ్జి, పశువుల నుంచి గొర్రెలు, మేకలు తదితర గ్రాసం తినే జంతువుల నుంచి ఆంత్రాక్స్ తదితర ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకుతాయని, ముఖ్యంగా వీధి కుక్కల నుంచి రేబీస్ వేగంగా వ్యాప్తించి ప్రాణాంతకంగా మారుతుందన్నారు. రేబీస్ సోకకుండా వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయాలని, ఇంట్లో పెంపుడు శునకాల వ్యాక్సిన్ వేసినట్లు ధృవీకరణ పొందాలన్నారు. వ్యాధి సోకిన కుక్క, పశువులు మరణిస్తే వాటి కళేబరాలు పూడ్చకుండా దహనం చేయాలన్నారు. జూనోసిస్ వ్యాధులు ప్రమాదకరమైనవని, మన పరిసరాలలో ఉండే జంతువుల నుంచే వస్తాయని, జంతువులను కుట్టిన దోమలు మనుషులను కుట్టడం వల్ల శునకాలను మనుషులు నేరుగా కలవడం వల్ల ఈవ్యాధులు సంక్రమిస్తాయని, వ్యాధి సోకిన పశువులు, పక్షులు మంద నుంచి వేరుచేసి వెంటనే చికిత్స చేయించాలన్నారు. పశుపక్ష్యాదులను ఉంచే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలను అడవిలో మేతకు పంపకపోవడం మంచిదని, దీంతో అడవి జంతువుల నుంచి వచ్చే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. దోమలను అరికట్టేందుకు ఇంటి, పశువుల షెడ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, చంద్రకళ, రవి, మమత, స్వప్న, భూజ్యోతి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల చక్రపాణి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచి స్రవంతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పొన్నాల రాజేందర్, యాదవ సంఘం నాయకులు గంధం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీధర్, పొన్నాల రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా రాంరావుపల్లి రహదారి

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో నుండి రామారావుపల్లి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిష్టంపేట గ్రామంలో నుండి రామారావుపల్లె వరకు కిలోమీటర్ రహదారి వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా కిష్టంపేట-రామారావుపల్లి రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

## చిన్న తరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహకాలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని రాష్ట్ర ఐటీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అపన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా జిల్లాకు మంజూరైన కుటీర పరిశ్రమల అభివృద్ధి ప్రోత్సాహకాల రూ.50 వేల విలువ గల డీడీలను 124 మంది లబ్ధిదారులకు మంత్రి కేటిఆర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం అందజేశారు. నియోజకవర్గంలో చందుర్తి 2, కోనరావుపేట 12, వేములవాడ అర్బన్ 5, వేములవాడ రూరల్ 3 మొత్తం 22 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజు, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జియో 4జీ ఫోన్ సేవలను ప్రారంభించిన డీఎస్పీ

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడలో జీయో 999 విలువ గల జియో భారత్ 4 జీ మొబైల్ ఫోన్ సేవలను వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ విజయ్ కుమార్, మేనేజర్ నిపున్, క్రాంతి, మల్లేష్, శ్రీనివాస్, జియో స్టాఫ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రుద్రంగి, ప్రభాతవార్త :**
మల్లారం 132 కేవీ 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో 39 కేవీ మర్రిగడ్డ, రుద్రంగి లైన్‌లో పీఎంఐ మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం చందుర్తి, రుద్రంగి మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చందుర్తి ఎస్ఏఈ రాకేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పిఎంఐ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ రాకేష్‌రెడ్డి కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



**చందుర్తి, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతివారం సామర్థ్యక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే వారానికి రెండు రోజులు కంప్యూటర్ క్లాస్‌లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏయే సబ్జెక్టుల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించి అదనపు ఉపాధ్యాయులను కూడా నియమించడం జరుగుతుందన్నారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత కోసం ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు లేని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్టేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, సెక్టోరియల్ అధికారిని పద్మజ, ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నిరాహార దీక్ష

**చందుర్తి, ప్రభాతవార్త :**
తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలకు 19 వేలు వేతనం ఇవ్వాలని, మృతిచెందిన కార్మికులకు పది లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. లేనిచో ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల బాధ్యులు మామిడి నరేష్, వాసం కిరణ్ కుమార్, కొమ్ము చరణ్, రుద్రంగి మండల బాధ్యులు కాదాసు లక్ష్మీనర్సయ్య, పోతు రాజేశం, ఎనగందుల రాజయ్యతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



# ఓదెలలో గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె బాట

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు ఓదెల మండలంలోని 22 గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ సిబ్బంది ఎన్నో కష్టాలు ఎదుర్కొని విపరీతమైనటువంటి దుర్గంధ వాసనలో పనిచేస్తున్నారని వారికి శ్రమకు తగ్గట్టుగా కార్మికులకు చట్టపరమైన, న్యాయపరమైన హక్కులు కల్పించాలని, గ్రామపంచాయితీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్‌సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ ప్రకారం 19వేల రూపాయలను వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 పంపు ఆపరేటర్లకు ఎలక్ట్రీషన్ అలాగే డ్రైవర్‌లకు కారోబార్, బిల్ కలెక్టర్ కు 19500 నిర్ణయించాలని గ్రామ పంచాయితీ కార్మికులు ప్రమాదం జరిగిన మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని గ్రామపంచాయితీ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగో లేబర్ కోడ్ ను తక్షణమే



రద్దు చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బంది అన్ని కార్మికుల చట్టాలను అమలు చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా, గ్రాడ్యుయేట్ గా గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆదివారం, పండుగ సెలవులను జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మెలోకి దిగిన సింగరేణి అద్దె వాహనాల యాజమానులు

## - డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ది సింగరేణి భూనిర్వాసిత వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 పరిధిలో కొనసాగుతున్న అద్దె వాహనాల యాజమానులు గురువారం నుంచి సమ్మెలోకి దిగారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు తోట సమ్మయ్య మాట్లాడుతూ సిఎంపిఎఫ్‌ను పూర్తిగా రద్దు చేయాలని, యూనిట్ రేట్ వేరియేషన్ విధానాన్ని పొందుపరచాలని, అద్దె వాహనాల యూనిట్ రేట్‌ను 2017వ సంవత్సరం నుంచి పెండచం లేదని, యూనిట్ రేట్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న 3 సంవత్సరాల కాలపరిమితి వాహనాలకు గాను 6 సంవత్సరాల కాలపరిమితిని పెంచాలని, ఇప్పటి నుంచి ఇచ్చే వాహనాలకు కూడా ఇదే కాలపరిమితిని కొనసాగించాలని, అదనపు కిలోమీటర్‌కు రూ.20 పెంచాలని, ఓసిపిలలో నడుస్తున్న అద్దె వాహనాలకు స్లాబ్ రేట్ పెంచాలని డిమాండ్ చేశారు. మైన్‌లో గానీ,




ఓసిలలో గానీ ఏదైనా ప్రమాదంలోజరిగితే సింగరేణి సంస్థనే బాధ్యత వహిస్తూ నష్టపరిహారం చెల్లించాలని, వాహనాల టెండర్‌ను పిలిచినప్పుడు ఆర్డర్‌లో యూనిట్ రేట్ కాలంలో డ్రైవర్ జీతం, మెయింటెనెన్స్, డీజల్‌ప్రతీ విషయాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. సమ్మెలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాజనవేన శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొయ్యడ శంకర్, ఉపాధ్యక్షులు తోడేటి సదానందంతోపాటు అద్దె వాహనాల యాజమానులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అమలు పరచడం కోసం కృషి చేసిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రామ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే, దాన్ని అమలు పరచడం కోసం కృషి చేసిన మహానీయుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని దళిత సంఘాల నాయకులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ సమీపంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద, అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్ర పటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, టిబిజికెఎస్ జిఎం కమిటీ మెంబర్ వడ్డెపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన



సేవలు ప్రధానంగా దళిత బహున వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. కార్యక్రమంలో నాతరి రాయమల్లు, శనిగరం రామస్వామి, మంతెన లింగయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, గొర్రె నర్సింగ రావు, రాసపల్లి రవి కుమార్, నాతరి ఆదిత్య తదితరులున్నారు.

# జులై 12న ఫిజియోథెరిపిస్ట్ పోస్టుకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జులై 12న ఫిజియోథెరపిస్ట్ పోస్టుకు వాక్ ఇన్ ఇంటరూ వ్యూ నిర్వహణ నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్, ఎన్‌సిడి ప్రోగ్రాం కింద పాలియేటివ్ కేర్‌లో ఖాళీగా ఉన్న ఒక ఫిజియోథెరపిస్ట్ పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ కోసం జులై 12న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వాక్ ఇన ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం గుర్తించిన, తెలంగాణ పారామెడికల్ బోర్డు వద్ద రిజిస్టరైన విశ్వవిద్యాలయం నుంచి ఫిజియోథెరిపీలో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండాలని, అభ్యర్థి వయస్సు 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల లోపు ఉండాలని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు జులై 12న ఉదయం 11గంటలకు ఒకటవ తరగతినుంచి 7వ తరగతి స్టడీ సర్టిఫికేట్లు, ఒరిజినల్, జిరాక్స్, విద్యార్హత సర్టిఫికేట్లతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు.

# ఇన్‌కమ్ టాక్స్ తప్పుడు ఫైలింగ్ చేయరాదు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఇన్‌కమ్ టాక్స్ తప్పుడు ఫైలింగ్ చేసి, రిఫండ్ తీసుకోరాదని ఇన్‌కమ్ టాక్స్ అధికారి దుర్గాప్రసాద్ దాస్ అన్నారు. గురువారం ఓసిపి 1లో రెండవ షిఫ్ట్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్, ఫైలింగ్ అంశాలపై ఆయన అవగాహన సదస్సునునిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు, ఇన్‌కం టాక్స్ రిఫండ్ కోసం తప్పుడు రిటర్న్స్ ఫైలింగ్ చేయరాదని, ఇది అందరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ స చంద్రశేఖర్, అరుణ్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశంతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) కొరకు అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి సంక్షేమ శాఖ, బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్ స) కోసం పెద్దపల్లి జిల్లాలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి డిగ్రీ పాసైన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో జులై 10లోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, జులై 16న ఆన్‌లైన్ పరీక్ష స్క్రీనింగ్ నిర్వహించి, జులై 21 పరీక్ష ఫలితాలను విడుదల చేసి, శిక్షణా తరగతులను 2023 జులై 31 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు బిసి స్టడీ సర్కిల్, ఉస్మానియా యూనివర్శిటీ సెంటర్ ఓయు క్యాంపస్, తార్నాకా హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధితపత్రాలతో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని, ఇతర వివరాలకు 040-27077929, 7780359322 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఢివైడెరెక్కిన కారు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

మండలంలోని నుస్తులాపూర్ చౌరస్తా వద్ద గంగాధర మండలానికి చెందిన తిరుపతి టాటా ఏసీ ఏపి 15టీసీ3520ను యూటర్న్ చేస్తుండగా హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న హోండా టీఆర్ నంబర్ కారు గంగాధర మండలానికి చెందిన భాస్కర్ రెడ్డి టాటా ఏసీని తప్పించబోయి డివైడర్‌కు ఢీకొట్టగా స్వల్ప గాయాలయ్యాయి.,స్థానికులు ఎల్ యం డి పోలీసులకు సమాచారం



అందించగా ఎల్ యం డి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

# జులై 12న జాబ్ మేళానిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు జులై 12న ఉదయం 11గంటలకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్, బ్రాంచి క్రెడిట్ మెనేజర్, బ్రాంచి మెనేజర్ పోస్టులకు జాబ్ మేళా నిర్వహిస్తున్న, 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు, ఇంటర్, డిగ్రీ విద్యార్హత గల నిరుద్యోగ, యువతీ, యువకులు జాబ్ మేళాకు అన్ని సర్టిఫికేట్, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, ఎంపికైన వారికి వేతనం ఉద్యోగ స్థాయిని బట్టి ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతంలో పని చేయాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 8985336947, 9502642441 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# అందరి మన్ననలను అందుకున్న తాహసీల్దార్ బండి ప్రకాశ్

## - ఘనంగా వీడ్కోలు పలికిన మండల ప్రజలు

మంథని - ప్రభాతవార్త

మంథని మండల తాహసీల్దార్‌గా దాదాపు రెండు సంవత్సరాలు విధులు నిర్వహించిన బండి ప్రకాశ్ బదిలీపైన కలెక్టరేట్ సూపరిండెంట్‌గా వెళ్లిన సందర్భంగా బుధవారం సాయంత్రం మంథనిలో ఆయనకు వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మంథని తాహసీల్దార్‌గా పనిచేసిన బండి ప్రకాశ్ అన్నివర్గాల వారికి అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాడని పేర్కొన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం ప్రకృతి విపత్తు వరదలు వచ్చిన సందర్భంగా తాహసీల్దార్ పోషించిన పాత్ర మరవలేనిదని కొనియాడారు. మండలంలో గోదావరితీర గ్రామాల్లోకి వరదనీరు చొచ్చుక వచ్చిన సందర్భంలో పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలకు సేవలు చేస్తూ ఏలాంటి ప్రాణనష్టం జరుగకుండా ఆస్తినష్టం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకున్నాడని అన్నారు. అలాంటి విపత్తు సమయంలో కీలకంగా వ్యవహరించిన తాహసీల్దార్‌ను జిల్లా యంత్రాంగం గుర్తించి ఆగస్టు 15న ఉత్తమ తాహసీల్దార్ అవార్డుతో సత్కరించిందన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రజలు సమస్యలపైన తాహసీల్దార్ కార్యాలయానికి వస్తే వెంటనే వారి సమస్యలను పరిష్కరించి పంపించేవాడని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించి వారికి మేలు చేశాడని అన్నారు. అదేవిధంగా ప్రమోషన్‌కు దగ్గరలో ఉండటంతో ఆర్డీవో ప్రమోషన్‌తో తిరిగి మంథనికి రావాలని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరారు. బదిలీపై వెలుతున్న తాహసీల్దార్ బండి ప్రకాశ్ మాట్లాడుతూ తాను మంథని మండలంలో పనిచేసి 2సంవత్సరాలు చాలా సంతృప్తికరంగా ఉందని తనకు అన్ని వర్గాల వారు సంపూర్ణ సహకారం అందించారని ఆయన అన్నారు. తనకు సహకారం అందించినట్లుగానే ప్రస్తుత తాహసీల్దార్‌కు సహకారం అందించాలని కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఇంఛార్జీ తాహసీల్దార్ గిరి అధ్యక్షత వహించగా ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మున్సిపల్ కమిషనర్ శారద, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఆర్ఐ రాజిరెడ్డితో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రేషన్‌డీలర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తాహసీల్దార్ బండి ప్రకాశ్‌ను ఘనంగా సన్మానించారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన జగ్జీవన్‌రాం

మంథని - ప్రభాతవార్త



దేశంలోని అణగారిన వర్గాలవారి కోసం వారి అభ్యున్నతికోసం మాజీ ఉపప్రధాని దివంగత నాయకుడు బాబు జగ్జీవన్‌రాం ఎనలేని కృషిచేశాడని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. గురువారం జగ్జీవన్‌రాం వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు క్యాంపు కార్యాలయంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించాడని అదేవిధంగా దళిత జాతి అభ్యున్నతి కోసంఎంతో కృషిచేశాడన్నారు. సమాజంలో అందరు సమానమని అందరికి సమాన విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన పోరాటం చేశాడన్నారు. జగ్జీవన్‌రాం ఆశయ సాధన కోసం అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, రవితేజగౌడ్, ఆర్ల నాగరాజు, పార్వతి కిరణ్, సతీష్, జంజర్ల శేఖర్, కాసిపేట బాపు, భండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించండి

## - గడప గడపకు పాదయాత్రలో చల్లా

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. గడప గడపకు పాదయాత్రలో భాగంగా గురువారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం గుమ్మళ్లపల్లి గ్రామంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పేద,ధనిక తేడా లేకుండా అందరికి పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు బీమా, రైతులకు ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమపాళ్లలో ముందుకు నడిపిస్తున్నాడని వచ్చే ఎన్నికల్లో మరో సారి బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# మంథనిలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల జాతర

మంథని - ప్రభాతవార్త



ఆషాడమాసాని ్న పురస్కరించుకుని మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల జాతర నిర్వహించారు. బోయినిపేట గ్రామం నుండి డప్పుచప్పుళ్లతో ముదిరాజ్‌కులానికి చెందిన మహిళలు గొల్లగూడెం మీదుగా కూచ్‌రాజ్‌పల్లి గ్రామశివారులోని పెద్దమ్మతల్లి దేవాలయానికి కాలినడకన వెళ్లి బోనాలను సమర్పించి మొక్కు ్లలను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోలు కనకరాజు, నాయకులు సబ్బని సమ్మయ్య, పోతరవేన లక్ష్మీరాజం, పోలు శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



భారతదేశ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం వర్ధంతిని గురువారం మంథనిలో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానివారికి సమానత్వం కోసం పోరాటం చేసిన మహానీయుడని చిన్నవయసులో మంత్రిగా ఉన్న జగ్జీవన్‌రాం మరణించే వరకు పార్లమెంటు సభ్యునిగా ఉన్నాడని వారు పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధికోసం పోరాటం చేశాడన్నారు. మహనీయుల గురించి ప్రతి ఒక్కరిరి తెలియాలనే ఉద్దేశంతోనే తమ నాయకుడు పుట్ట మధు మంథనిలో విగ్రహాలను ఏర్పాటు చేశాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు బత్తుల సత్యనారాయణ, ఆకుల కిరణ్, గట్టయ్యతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి దేవాలయానికి నిధులు మంజూరు

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గుండి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి పది లక్షల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేసినందుకు గుండి ఎంపిటిసి మద్ది శ్యాంసుందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్, వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంకటాలు తొలగించే సంకటహార చతుర్థి

మంథని - ప్రభాతవార్త



సంకటహార చతుర్థిని పురస్కరించుకుని గురువారం మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతినెలకు ఒకసారి వచ్చే సంకటహార చతుర్థిరోజున భక్తులు దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సంకటహార చతుర్థి సందర్భంగా భక్తులు ఉపవాసదీక్షలు చేపట్టుతారు, రాత్రి చంద్రోదయం అనంతరం వారు ఉపవాసదీక్షను విరమిస్తారు. మంథని పట్టణంలోని తమ్మిచెరువుకట్ట వీధిలో ఉన్న శ్రీ మహాగణపతి దేవాలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ దేవాలయానికి ప్రతి భక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని దేవాలయం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సుందరంగా అలంకరించారు.

# మాదిగ జెఏసి మంథని డివిజన్ అధ్యక్షునిగా శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని డివిజన్ మాదిగ జెఏసి అధ్యక్షునిగా మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బూడిద శంకర్‌ను నియమించారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించిన నియామక పత్రాన్ని అందించారు. మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఆదేశాల మేరకు బూడిద శంకర్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన న నియామకానికి సహకరించిన మాదిగ జేఏసి వ్యవస్థాపకులు పిడమర్తి రవి, జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద రాజయ్య, ముత్యాల లింగయ్య, కరుణ కృష్ణ, బూడిద రాజు, మంథని రాకేశ్, నక్క శేఖర్, రాజేశ్వర్, అక్కపాక సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటి విద్యార్థికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగోళపు అశ్వితకు బాసరలోని ఐఐఐటిలో ప్రవేశం లభించడంతో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో అశ్వితకు ఘన సన్మానం చేసి అభినందించారు. ఐఐఐటికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని గ్రామస్తులు కోరారు.

# జెల్ జంగల్ జమీన్ కొమురం భీం కల సాకారం





**మొదటి పేజీ తురువాయి..**

పట్టణంలోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో గురువారం పోడు భూములను సాగు చేసుకుంటున్న 1614 మంది గిరిజనులకు లబ్ధిదారులకు 2558 ఎకరాల హక్కు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ గిరిజనుల దశాబ్ధాల కలను సాకరం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ దే అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయితీలగా చేసి 3వేల గిరిజన సర్పంచులు, 30 వేల గిరిజన వార్డ్ మెంబర్‌లుగా చేయడం జరిగిందాన్నరు.గ్రామ పంచాయితీలుగా చేయడమే కాకుండా సమగ్ర అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నో ఎండ్లు పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనులు, అదివాసుల చిరకాల కోరిక నేరవేరిందని అన్నారు. జెల్ జంగల్ జమీన్ నినాలతో కొమురం భీం కలలను సాకారం చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో లక్ష 51వేల మంది ఏకకాలంలో 4లక్షల ఎకరాలకు యాజమాన్య హక్కు పట్టాలు అందించడం జరిగిందాన్నరు. మా హక్కులు మాకు ఉండాలని అనే నినాదంతో ముందుకు సాగడం జరుగుతుందని అన్నాంతు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1614 మంది గిరిజినలకు 2558 పట్టాలను అందజేశామన్నారు.పట్టాలు పోందిన వారికి రైతు బందు, రైతు భీమా వర్తింస్తుందని అన్నారు. భవిష్యత్తులో భూ వివాదలు తలెత్తకుండా పక్బందీగా అటవీ యాజమాన్యం హక్కులు కల్పించామన్నారు. తెలంగాణ గడప గడపకు సంక్షేమ పథకాలను అందలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ హరితహారం ద్వారా 5లక్షల 13వేల ఎకరాల్లో కొత్తగా అడవిని సృష్టించామని గుర్తు చేశారు. గుంట భూమి ఉన్న రైతు కు రైతు భీమా అమలు చేస్తున్నామన్నారు. ఎస్టిలకు 6శాతం రిజర్వేష ను 10 శాతం పెంచామన్నారు. కేసిఆర్ గుండె చప్పుడు అదివాసుల ఆత్మ బంధువు అయ్యారని అన్నారు. 73వేల కోట్ల రుపాయాలు 65లక్షల రైతుల ఖాతలో రైతు బంధు సోమ్ము వేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ నినాదం నీళ్ల నిధులు,నియమాకలు అంటు ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.



2లక్షల 20వేల ఉద్యోగాలు ప్రభుత్వ రంగలలో భర్తి చేసుకుంటు, టిఎస్ఐపాస్ ద్వారా ప్రవేటు రంగాలను తీసుకవచ్చి పరిశ్రమలను స్ధాపించుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యమ పునాదికి న్యాయం జరుగుతుందని అన్నారు. అంతకుముందు సమీకృత కార్యాలయంలో కుటీర వ్యాపార పథకం క్రింద 124 మంది ఎస్సిలకు లబ్దిదారులకు ఆర్ధిక సహాయం అందజేయాడం జరిగిందన్నారు. దళితుల అభ్యునతికి దళిత బంధు అందించడం జరిగిందన్నారు. దళిత బంధు పథకంతో కూలిలు నేడు యజమానులుయ్యారు అని అన్నారు.

**- అటవీ భూములను పట్టాల అందించడం సాహసోపేతమైన నిర్ణయం**
**- మంత్రి కొప్పుల ఈశ్వర్**

వందలాది గిరిజనులకు అటవీ భూముల పట్టాలను అందించడం సాహసోపేతమైన నిర్ణయం అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విదంగా అనేక అబివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ది జరుగుతుందని అన్నారు.గిరిజనల అభివృద్దికి పోడు భూముల పట్టాలను అందించడం జరుగుతుందని అన్నారు.9 సంవత్సరాలు గడవక ముందే తెలంగాణ దేశానికి మోడల్‌గా నిలిచిందన్నారు.గిరిజనలకు ప్రతేక పాలన అందించడం కోసం తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చడం జరిగిందన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మంజూరు చేసిన గ్రామ పంచాయితీలకు అన్ని రకాల మౌళిక వసతులు వైకుంఠదామం,మిషన్ భగీరథ, వంటి సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారతు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు,జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టిపిటిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,సెస్ చైర్మన్ చిక్కల రామారావు, గ్రంథాయల చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాధవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్, జడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతి నిదులు పాల్గొన్నారు.



## మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

**- ఎప్పటికప్పుడు ఎఫ్‌సిఐకు రైస్ డెలివరీ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తూ ఎప్పటికప్పుడు ఎఫ్‌సిఐకు రైస్ డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలోని గౌరీనాథ్ ఇండస్ట్రీస్, కాట్నపల్లి గ్రామంలోని కనకదుర్గ ఇండస్ట్రీస్‌లను కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ 2022కు సంబంధించిన రైస్ మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తూ ఎప్పటికప్పుడు ఎఫ్‌సిఐకు రైస్ డెలివరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లింగ్ ప్రక్రియ జరుగుతున్న అంశాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పూర్తి సామర్థ్యం మేరకు రైస్ మిల్లులను నడపాలని, సకాలంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం, సరఫరా చేసిన బియ్యం, రైస్ మిల్లులో అందుబాటులో ఉన్న ధాన్యం తదితర వివరాల రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులపై రెవెన్యూ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, రైస్ మిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం రైస్ డెలివరీ పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా ప్రణాళికబద్ధంగా రైస్ మిల్లింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిలా్ల కలెక్టర్ వెంట జూలపల్లి తహశీల్దార్ అబూబాకర్, శ్రీరాంపూర్ తహశీల్దార్ ధీరజ్ తదితరులున్నారు.

## జడ్పీహెచ్‌ఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**రుద్రంగి, ప్రభాతవార్త:** రుద్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పరిశీలించి ప్రస్తుతం విద్యా సంవత్సరం పాఠ్యాంశాల బోధన తీరుపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడి జీవశాస్త్రంపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల సమాధానంతో సంతృప్తి చెందారు. రాబోయే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఇప్పటి నుండే కష్టపడాలని విద్యార్థులకు సూచించారు. నూతనంగా ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులు, ఉచిత నోట్ పుస్తకాలను పరిపూర్ణంగా ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా మమ్మల్ని సంప్రదించాలని సూచించారు. ఈ నెల 31వ తేదీ లోపు ప్రతి విద్యార్థికి మూడు భాషల్లో పరిపూర్ణంగా చదవడం రావాలని దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలని కోరారు. కేజీబీవీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం రుచిచ ఊశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు, సెక్టోరియల్ అధికారిని పద్మజ, ప్రధానోపాధ్యాయులు అంబటి శంకర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వనిత పాల్గొన్నారు.




## హుజురాబాద్‌లో... కౌశిక్ వల్ల కారు ఆగిపోతుంది.. మహాప్రభో.. మరో అభ్యర్థిని చూడండి

**- కౌశిక్‌పై అధిష్టానానికి ఫిర్యాదు.. బిఆర్ఎస్ సీనియర్ నేత తుమ్మేటి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీకి కంచుకోటలాంటి హుజురాబాద్ నియోజకవర్గంలో అవగాహన లేని నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి వల్ల హుజురాబాద్‌లో కారు ఆగిపోతుందని, మహా ప్రభో.. ఇంచార్జిని మార్చి మీకు నచ్చిన అభ్యర్థిని ప్రకటించి హుజురాబాద్‌ను గులాబి పార్టీ కైవసం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడింట్ తారక రామారావుకు బిఆర్ఎస్ సీనియర్ నేత, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గురువారం రాష్ట్ర బిఆర్ఎస్ అధిష్టానానికి ఫిర్యాదు చేసారు. రాష్ట్రంలో గులాబి పార్టీకి దిక్సూచిలాగా హుజురాబాద్ అసెంబ్లీ స్థానం మొదటి నుండి ముఖ్యమంత్రి కేసిఆర్ తన దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేసారని, ప్రభుత్వ పరంగా ఎంత గొప్ప కార్యక్రమం చేపట్టిన హుజురాబాద్ నుండి ప్రారంభించిన విషయాన్ని సమ్మిరెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, దళితబంధు లాంటి గొప్ప సంక్షేమ పథకాలను దేశం మనవైపు చూసే విధంగా చేసిన ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నిక తర్వాత బాధ్యత గల వ్యక్తిని నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు ఇవ్వకపోవడం వల్ల పార్టీ రోజురోజుకు వెనుకబడి పోతున్నదని సమ్మిరెడ్డి తన లేఖలో ఆందోళన వ్యక్తం చేసారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నుండి ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలను, నియోజకవర్గంలోని అధికారులను చిన్నచూపు చూస్తూ కౌశిక్‌రెడ్డి తన ఇష్టానుసారంగా అనేకకార్యక్రమాలలో నోరు పారేసుకోవడం వల్ల అనేక సమస్యలు నియోజకవర్గంలో పేరుకుపోయాయని, గత 15రోజులుగాప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వెళ్లిపోవడానికి సమలోచనలు చేస్తూ అనుకూల రాజకీయ పార్టీల నేతలను ఆశ్రయిస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గం నుండి తప్పుడు నివేదికలు పంపుతూ ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన కమిటీని ఇక్కడి నివేదికలు పక్కదారి పట్టిస్తున్నాయని సమ్మిరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న నియోజకవర్గ ఇంచార్జి అవినీతి అక్రమాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ తనకు నచ్చిన వారిని అందలం ఎక్కిస్తున్నారని సమ్మిరెడ్డి పేర్కొన్నారు. 20వేల దళిత కుటుంబాలకు హుజురా బాద్ నియోజకవర్గంలో రెండు వేల కోట్ల రూపాయలతో దళితబంధు అమలుచేసి దేశానికే పైలేట్ ప్రాజెక్టుగా నిలిచిన ఈ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆరుగురు నేతలకు రాష్ట్ర స్థాయి, కార్పోరేషన్ చైర్మన్ల హోదాలు కల్పించి అధికారాలు కట్టబెట్టిన 2021 ఆక్టోబర్ 30నుండి ఈరోజు వరకు బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో ఒక్క శాతం కూడా గ్రాఫ్ పెరగలేదని, దానికి ప్రదాన కారణం ఇంచార్జి పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారశైలి, ప్రతిపక్ష పార్టీలకు అనుకూలంగా ాారుతున్నదని సమ్మిరెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ పార్టీని వీడి బయటకు వెళ్లిపోకముందే ఇంచార్జిగా ఉన్న కౌశిక్‌రెడ్డిపై సంపూర్ణ విచారణ జరిపి, ఆయన బాధ్యతలు తొలగించి సమర్ధుడైన నేతను నియమించాలని సమ్మిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేసారు.

